# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 27, జూన్ 2026 | 16 పేజీలు




# భద్రాద్రికి..
# మహా శుభారంభం

## రామయ్య ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చరిత్రలో మరో స్వర్ణ అధ్యాయానికి నేడు శ్రీకారం చుడుతోంది. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు శనివారం ఉదయం 7.30 గంటలకు శుభ ముహూర్తంలో అధికారికంగా పనులు ప్రారంభం కానున్నాయి.

2వ పేజీలో...

- రూ.200 కోట్లతో భద్రాద్రికి కొత్త వైభవం
- నేడు 7.30కు పవిత్ర ముహూర్తం
- భక్తులకు అత్యాధునిక వసతులే లక్ష్యం
- శ్రీరామ నవమి నాటికి తొలి దశ పూర్తి లక్ష్యం
- ముఖ్యమంత్రి ప్రత్యేక పర్యవేక్షణలో పనులు
- భద్రాద్రి వైభవానికి నూతన అధ్యాయం
- పనులను వీక్షించనున్న ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు..
- సీఎం, మంత్రుల నిరంతర పర్యవేక్షణ









2వ పేజీలో...

## పామాయిల్ సాగులో రాష్ట్రాన్ని
# నెంబర్ వన్‌లోకి తీసుకొస్తాం

- రాష్ట్రంలో 14 ఫ్యాక్టరీ లు నిర్మాణాలకు ప్రతిపాదన
- ఆగస్టు 15 నాటికి పామాయిల్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తాం
- కల్లూరుగూడెం ఫ్యాక్టరీ పనులు పరిశీల అనంతరం మంత్రి తుమ్మల

సత్తుపల్లి జూన్ 26 ప్రభాతవార్త

పామాయిల్ పంట సాగులో తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే నెంబర్ వన్ గా చేసి తీరుతామని, రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో రూ 102 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రితుమ్మలపరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోరిక మేరకు




## వైద్యారోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగి
# హల్చల్

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఎయిడ్స్ విభాగంలో పనిచేసే చిన్న కాంటాక్ట్ ఉద్యోగి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అంతా తానే అంటూ హల్చల్ చేస్తున్నాడు. ఈ విషయం ఆ శాఖలో పని చేస్తున్న ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ ఇప్పటిదాకా ఉన్న ఆ ఉన్నత ఉద్యోగులు ఇతని ఆగడాలను చూసి చూడనట్లు వదిలేశారు. దీన్ని అవకాశంగా తీసుకున్న సదరు కాంట్రాక్టు ఉద్యోగి తన కార్యక్రమాలను అడ్డు అదుపు లేకుండా నిర్వహిస్తున్నాడు. వైద్య ఆరోగ్యశాఖ కు ఈ కాంట్రాక్టు ఉద్యోగికి ఎలాంటి సంబంధం ఉండదు. ఇతను పనిచేసేది డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్ . కానీ ఆ అతను ఆ శాఖకు సంబంధించిన పనులేవీ పూర్తిస్థాయిలో చేయడు. ఆఫీసుకు వచ్చి అటెండెన్స్ వేసుకొని మొత్తం వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన కార్యక్రమాలలో నిమగ్నమవుతుంటాడు.



2వ పేజీలో...

- చేసేది డిపిసియులో చిన్న కాంట్రాక్టు ఉద్యోగం
- ఆ శాఖ పనులు చేయకుండా వైద్యారోగ్య శాఖలో పైరవీలు
- డీఎంహెచ్‌ఓలో పై అధికారులను మభ్యపెట్టి వసూళ్ల పర్వం..
- ప్రైవేటు బ్లడ్ బ్యాంకులు, ఆస్పత్రులు వైద్యారోగ్య శాఖ అనుబంధంగా పనిచేసే ఎన్జీవోల దగ్గర వసూళ్లు
- తనను ప్రశ్నించే తన శాఖ ఉద్యోగులపై వేధింపులు
- కలెక్టరేట్‌కు కొద్ది దూరంలో చెరువుకొమ్ము తండా వద్ద ఉన్న ఓ ఫామ్ హౌస్ లో సెటిల్మెంట్లు
- ఇబ్బందులు పడుతున్న వైద్యారోగ్య శాఖ, గి సాక్స్ మహిళా ఉద్యోగులు

## మాదకద్రవ్యాల నిర్మూలన..
## ప్రతి ఒక్కరి బాధ్యత



16లో...



- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్
- ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజమే లక్ష్యం : పోలీస్ కమిషనర్

## వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగి హల్చల్

### మొదటి పేజీ తరువాయి..

జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు వచ్చే అధికారులను మచ్చిక చేసుకుని నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారి పనులు చేస్తూ వారికి దగ్గరవుతాడు. దీంతో పై అధికారులు కూడా అతనిని ఏం చేస్తున్నాడని పట్టించుకోరు. దీనిని ఆసరాగా తీసుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పైరవీల పర్వానికి తెరలేపుతాడు. జిల్లాలో ఉన్న ప్రైవేటు బ్లడ్ బ్యాంకులు, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు ల్యాబ్ లు ఇంకా వైద్యారోగ్య శాఖతో సంబంధం ఉన్న ఇతర సంస్థలకి తానే వైద్యారోగ్య శాఖ నుంచి అన్నీ చేస్తానంటూ మభ్యపెడుతుంటాడు. బ్లడ్ బ్యాంకులు ఆసుపత్రులు ల్యాబ్ లు రెన్యువల్సుకు సంబంధించి కీలకంగా వ్యవహరిస్తాడు. జిల్లాలో నిర్వహించే ఆసుపత్రులు బ్లడ్ బ్యాంకులు పూర్తిస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు అనుగుణంగా ఉండవు. అయినా ఆసుపత్రులు బ్లడ్ బ్యాంకులు వైద్యారోగ్య శాఖ నిబంధనలను పాటించకుండానే కొనసాగుతున్నాయి. ఇలాంటి వాటిని అవకాశం గా తీసుకొని అనుమతులు ఇప్పిస్తూ.. రెన్యువల్ సమయంలోను తాను చేయిస్తానని చెప్పి బ్లడ్ బ్యాంకులో ప్రైవేటు ఆసుపత్రుల ల్యాబ్ ల వద్ద పెద్ద మొత్తంలో వసూలు చేస్తుంటాడు. బ్లడ్ బ్యాంకులు ఆసుపత్రుల రెన్యువల్ ఫైల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి వచ్చినప్పుడు సంబంధిత అధికారులతో ఏదో ఒక రకంగా సంతకాలు చేయిస్తూ వాటిని పూర్తి చేస్తాడు. అంతేకాకుండా తను పనిచేసే విభాగంలో అనుబంధంగా ఉండే ఎన్జీవోలలో సైతం జోక్యం చేసుకుంటూ సదర్ ఎన్జీవోలను నానా ఇబ్బందులు పెడుతుంటాడు. ఎన్జీవోలకు వచ్చే నిధులను వారికి సకాలంలో అందకుండా అనేక సమస్యలను సృష్టిస్తుంటాడు. ఎన్జీవోల కార్యక్రమాలు సరిగా ఉండవని నిబంధనలు పాటించాలని అందులో పనిచేసే ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వరని అసలు ఎలాంటి కార్యక్రమాలు చేయకుండానే నిధులు తీసుకుంటారని రకరకాల ఆరోపణలు వాళ్ల మీద చేస్తాడు. ఎన్జీవోలకు సక్రమంగా నిధులు వెళ్లాలంటే నేను చేయిస్తాను అంటూ వారి దగ్గర వసూళ్ల పర్వానికి తెర లేపుతాడు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెడికల్ ఆఫీసర్ల పోస్టులు పడ్డప్పుడు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పైరవీలు చేస్తాడు. ఇవన్నీ సెటిల్మెంట్లు చేయడం కోసం కలెక్టరేట్ కు దగ్గరలోనే ఉండే చెరువుకొమ్ము తండా వద్ద ఉన్న ఫార్మ్ హౌస్ ని తన స్థావరంగా ఎంచుకున్నాడు. ఇక వివిధ రకాల సమస్యలు ఎదుర్కొనే ఎన్జీవోలలోని ఉద్యోగులను ముఖ్యంగా మహిళలను మీ సమస్యలను ఫామ్ హౌస్ కి వచ్చి పరిష్కరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఉంటాడు. తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్జీవోలలో పనిచేసే మహిళలు ఆ ఫామ్ హౌస్ కి వెళ్లి సమస్యలను పరిష్కరించుకొని ఆ తర్వాత తమ బాధను వెళ్ళగొక్కుతున్నారు. అసలు ఈ ఎన్జీవోల కార్యక్రమాలను డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ (డిపిఎం), డిస్టిక్ ఐ సి టి సి సూపర్వైజర్ చూడాలి. కానీ సదరు ఈ ఉద్యోగి డిపిఎం, దీ।ళీ లను వారు ఆ పనులు చేయకుండా తానే చేసి ఎన్జీవోలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఎన్జీవోలలో పనిచేసేవారు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ విషయంలో హైదరాబాద్ వరకు ఫిర్యాదులు వెళ్లిన స్థానిక రాజకీయ అధికారుల అండదండలతో తనను ప్రశ్నించే వారిని బెదిరించాడని ఫిర్యాదులు ఉన్నాయి. అంతేకాకుండా ఎయిడ్స్ విభాగంలోని ఐసిటిసి, పి పి టి సి టి, ఏఆర్ టి లలో పని చేసే ఉద్యోగుల విషయంలో కూడా జోక్యం చేసుకుంటాడు. ఈ విబాగాలకు సంబంధించి బాధ్యతలు నిర్వహించవలసిన తనకంటే పై స్థాయి ఉద్యోగుల పనులు కూడా తన చలాకీతనంతో మాటగారితనంతో తనకున్న పలుకుబడితో తానే నిర్వహిస్తూ ఉంటాడు. జిల్లాలో వీరికి అధికారిగా ఏడిఎంహెచ్ వో ఉంటారు. అయితే జిల్లాకు వచ్చే సంబంధిత అధికారులను ఈ కాంట్రాక్టు ఉద్యోగి మచ్చిక చేసుకుని హెచ్ఐవి విభాగంలో పనిచేసే ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తుంటాడు. సదరు అధికారిని కలవాలంటే తనకు చెబితే తానే కల్పిస్తానని మీకు ఏ సమస్యలు రాకుండా చూస్తానని ఆ ఉద్యోగులను మభ్యపెడుతుంటాడు. దీంతో ఆ ఉద్యోగులు కూడా ఏ సమస్యలు రాకుండా ఉండకూడదనే ఉద్దేశంతో సదరు కాంట్రాక్టు ఉద్యోగు మాటలు నమ్మి అతని ఫాలో అవుతుంటారు. ఈ నేపథ్యంలో సమస్యలు తానే సృష్టించి వాటిని తానే పరిష్కరిస్తానని నాకు కావలసింది మీరు ఇవ్వాలని ఉద్యోగులను సామ దాన భేద దండోపాయాలతో బెదిరిస్తుంటాడు. వీరిని సైతం సమస్యలను పరిష్కరించుకోవడానికి తన ఫామ్ హౌస్‌కి రావాలని తీసుకెళ్తుంటాడు. ఈ విషయాలను పట్టించుకోవాల్సిన వారు మిన్నకుండిపోతున్నారు. కారణం సదరు కాంట్రాక్టు ఉద్యోగిని ప్రశ్నిస్తే తమను వేధింపులకు గురి చేస్తూ ఉంటాడనే భయం వారిలో ఉంటుంది. దీంతో సదరు కాంట్రాక్టు ఉద్యోగి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో తాను ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతున్నాడు.

### పైరవీలతోపాటు సొంత వ్యాపారాలు ..

సదరు కాంట్రాక్టు ఉద్యోగి తన ఆఫీసుకు వచ్చి సంతకం చేసి పైరవీల ఫైలు చూసుకొని ఆఫీస్ నుంచి వెళ్ళిపోతాడు. సదరు ఉద్యోగి ఈ ఉద్యోగం తో పాటు అనేక సొంత వ్యాపారాలు చేస్తుంటాడు. ఖమ్మం అర్బన్ మండలంలోని కొంత వ్యవసాయ భూమి లీజుకు తీసుకొని తోటలు వేస్తుంటాడు. అక్కడే ఉన్న ఫామ్ హౌస్ లోనే తన అక్రమ కార్యకర్తలన్నీ కొనసాగిస్తుంటాడు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఉన్నతాధికారులకు ఈ విషయాలు తెలిసినప్పటికీ కొందరు చూసి చూడనట్లు వదిలేశారు. దానికి కారణం ఆ అధికారులకు కావలసిన ఏర్పాట్లు అన్నీ సదరు కాంట్రాక్టు ఉద్యోగి నిర్వహిస్తుంటాడు. ఇప్పుడు నూతనంగా వచ్చిన అధికారులన్నా సదరు ఉద్యోగిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోకి రాకుండా డీఏపీసీయూలోనే తను నిర్వహించాల్సిన పనులను నిర్వహించేలా చేయాలని గతంలో ఇతడు చేసిన అనేక అరాచకాలను విచారించి శిక్షించాలని జిల్లా వైరా వైద్య ఆరోగ్యశాఖలోని కొంతమంది, సదరు కాంట్రాక్టు ఉద్యోగి బాధితులు, ఇతని వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డ ఎన్జీవోలలో పనిచేసే మహిళా ఉద్యోగులు కొన్ని బ్లడ్ బ్యాంకులు ప్రైవేటు ఆసుపత్రులు డిమాండ్ చేస్తున్నాయి.

## పామాయిల్ సాగులో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌లోకి తీసుకొస్తాం

### మొదటి పేజీ తరువాయి..





రైతులుకు అందుబాటులో ఉండే విధంగా కల్లూరుగూడెం గ్రామంలో ఈ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నామని, ఆగస్టు 15 నాటికి ఈ ఫ్యాక్టరీనిరైతులకుఅందుబాటులో తీసుకొస్తామని మంత్రి తుమ్మల అన్నారు. ఫ్యాక్టరీ ప్రారంభించక ముందే ఈ నెలలో రైతుల పామాయిల్ గెలలనుకొనుగోలుచేయడానికికలెక్షన్ పాయింట్ను ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేయాలని ఆయిల్ ఫెడ్ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ పంటలన్నిటిలో పామాయిల్ పంట మించిన సాగు మరొకటి లేదని, పండిన పామాయిల్ కి రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గాను రాష్ట్రంలో మరో 14 పామాయిల్ ఫ్యాక్టరీలు రెండేళ్లలో నిర్మించడానికి ప్రతిపాదన చేయటం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గుర్తు చేశారు. రాష్ట్రంలో రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అన్నారు. టన్ను ధర మినిమం 20,000 వేలు నుంచి 25,000 వేలు వరకు ధర నిలకడగా లభించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చే విధంగా దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో కలిసిత్వరలోప్రధానమంత్రితో భేటీ అవుతామని మంత్రి తుమ్మలన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన అవకాశంతో శ్రీరామచంద్రుని దయతో ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని భవిష్యత్తులో మిగిలిపోయిన పనులు కూడా పూర్తి చేస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. బుగ్గపాడు ఫుడ్ పార్క్ ఇప్పుడు వచ్చిన పరిశ్రమతో పాటు త్వరలో రెండు మూడు నెలల లో మరో రెండు, మూడు ఫ్యాక్టరీలు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి తుమ్మల అన్నారు. అభివృద్ధిలో తెలంగాణలోనే ఖమ్మం జిల్లాను నెంబర్ వన్ గా ఉంచడమే తన లక్ష్యమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. సత్తుపల్లి టు కొవ్వూరు కు రైల్వే లైన్...ఇప్పుడు ఉన్న సత్తుపల్లి రైల్వే లైన్ కు ఆంధ్ర ప్రాంతం అయిన కొవ్వూరు వరకు, ఇటు విజయవాడ సమీప కొండపల్లి వరకు రైల్వే కనెక్టివిటీ కొరకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి కింజారపు రామానాయుడు ని కలిసి ప్రతిపాదన చేయడం జరిగిందని తుమ్మల తెలిపారు. అలాగే భద్రాచలం రాముల వారి సమీపంలో విమానాశ్రయం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా కల్లూరుగూడెంలో ఫ్యాక్టరీ నిర్మించినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఈ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇక్కడ రిఫైనరీ ఫ్యాక్టరీ నిర్మించాలని మంత్రి తుమ్మలను ఎమ్మెల్యే కోరారు. రూ 102 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ పామాయిల్ ఫ్యాక్టరీలో గంటకు 15 టన్నులు గానుగ ఆడే సామర్థం ఉందని, త్వరలో దీన్ని 60 టన్నులకు పెంచే విధంగా కృషి చేస్తామని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ ఫ్యాక్టరీని రెండు నెలల్లో పూర్తి చేసిరైతులకు అందుబాటులోకి తెస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్, కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఆయిల్ ఫెడ్ అధికారులు రాధాకృష్ణ, నాగబాబు, సొసైటీ అధ్యక్షుడు గొర్ల సంజీవరెడ్డి, డిసిసి కార్యదర్శి సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బి వెంకటేశ్వరావు, రాసూర్ గంగరాజు, వెల్ది జగన్మోహన్రావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, పైడి వెంకటేశ్వరరావు, కె.వి, నాగ ప్రసాద్, పలువురు రైతులు అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

## భద్రాద్రికి మహా శుభారంభం..!

### మొదటి పేజీ తరువాయి..

పనులను చేపట్టనున్న ప్రముఖ నిర్మాణ సంస్థకు చెందిన సాంకేతిక నిపుణులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం, మాడ వీధులు, భక్తుల వసతి సముదాయాలు, రాకపోకల సౌకర్యాలపై సమగ్ర సర్వే చేపట్టి కార్యాచరణకు తుది రూపు ఇచ్చారు.

భక్తులకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు, భద్రాద్రి ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత ఇనుమడింపజేసేలా మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు అధికారులు తెలిపారు.

పనుల ప్రారంభ కార్యక్రమాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు పరిశీలించనుండగా, తొలి దశ పనులను వచ్చే శ్రీరామ నవమి నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. పనుల పురోగతిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షి ంచనుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో భక్తులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి క్షేత్రం మరింత వైభవోపేతంగా రూపుదిద్దుకుని దేశవ్యాప్తంగా వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

చింతకాని మండలం జగన్నాథపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అడిషనల్ డీసీపీ రామానుజం భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటించే మార్గాలు, సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు, వీఐపీ కాన్వాయ్ ప్రయాణించే రూట్లలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా చర్యల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## సమిష్టి కృషితో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

**బొడ్రాయి, ముత్యాలమ్మతల్లి పునప్రతిష్ఠ చేపట్టడం అభినందనీయం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి, సాబీర్ పాషా**

లక్ష్మీదేవిపల్లి, జూన్ 26 ప్రభాతవార్త



మన ప్రాచీన సంస్కృతీ సాంప్రద్ధాయాలను, ఆచారాలను ప్రతిఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం, అనిశెట్టిపల్లి గ్రామంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించిన బొడ్రాయి, ముత్యాల మ్మతల్లి పునప్రతిష్ఠ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇటువంటి శుభకార్యాలు భక్తిభావంతో కూడిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్ తరాలకు మన మూలాలను అందిస్తాయని తెలిపారు. గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా సమిష్టి కృషితో, కలిసికట్టుగా ఉంటూ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇంతటి మహత్తరమైన పునప్రతిష్ఠ కార్యక్రమాన్ని గ్రామస్థులు ఐక్యతతో విజయవంతం చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అనంతరం ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్నదానం వంటి సత్కార్యాలు సమాజంలో సేవాభావాన్ని, మానవత్వాన్ని చాటుతూ ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట నర్సయ్య, రమణయ్య, వీరబాబు, నాగేశ్వర్రావు, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనివాసరావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు

కామేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:

ఓటరు సవరణ సర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు



కోరారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో శుక్రవారం ఈ మేరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఎస్ ఐ ఆర్ తో ప్రతి ఒక్కరూ తమ ఓటుకు సంబంధించిన పూర్తి వివరా లను సమగ్రంగా సమీక్షి ంచుకోవచ్చునని, ఏమైనా తప్పులుంటే సరి చేసుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.నిరక్ష య్లం చేస్తే ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక్కరు తమ వివరాలను నమోదు చేసు కోవాలని సూచించారు.తొలుత ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ జీ. వరలక్షి ్మ, బి ఎల్ ఎ జి.వెంకన్న, బత్తుల రాంబాబు, రాయల వీరన్న, గొర్రెపాటి రామయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీతలరాతను మార్చే అసలైన ఆయుధం..“చదువే“

ఏన్కూరు,జూన్ 26, ప్రభాతవార్త :

ఒక మనిషి జీవితాన్ని..కుటుంబ భవిష్యత్తును..సమాజంలో అతని స్థానాన్ని మార్చగల గొప్ప శక్తి చదువు.పేదరికం కష్టాలు..అవకాశాల కొరత వంటి ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని అధికమించి ఉన్నత శిఖరాలను అధిరోహించే మార్గం విద్యేనని విద్యావేత్తలు..మేధావులు పేర్కొంటున్నారు. నేటి పోటీ ప్రపంచంలో ధనం కంటే..జ్ఞానానికి ఎక్కు వ విలువ ఉంది.చదువుకున్న వ్యక్తి కేవలం ఉద్యోగాన్ని మాత్రమే కాదు..ఆత్మవి శ్వాసాన్ని..వ్యక్తిత్వ వికాసాన్ని..నా యకత్వ లక్షణాలను..సమాజానికి సేవ చేయాలనే బాధ్యతను కూడా సంపాదిస్తాడు.అందుకే విద్య అనేది ఒక స ర్టిఫి కెట్ మాత్రమే కాదు..జీవితాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధం.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరిస్థితులను సాకుగా చూపకుండా చదువును తమ విజయానికి పునాదిగా మార్చుకోవాలి.చరిత్రలో సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన ఎంతోమంది కేవలం విద్య బలంతోనే అత్యున్నత పదవులను అధిరోహించి లక్షల మం దికి ఆదర్శంగా నిలిచారు.వారి విజయాల వెనుక ఉన్న అసలైన రహస్యం కష్టపడి చదవడమే. నీ తలరాతను ను వ్వే రాయాలి! అనే స్ఫూర్తిదాయకమైన మాటను నిజం చేసే అసలైన చదువు అనేది కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాదు..అది మన ఆలోచన విధానాన్ని..నైపుణ్యాలను..మరియు వ్యక్తిత్వాన్ని మార్చే ఒక అద్భుతమైన సాధనం.చ దువు అనేది కేవలము పుస్తకాలు చదవడం మాత్రమే కాదు..అది జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లే ఏకైక ఆ యుధం..కోరుకున్న భవిష్యత్తును సొంతం చేసుకోవడానికి ఇది అత్యంత శక్తివంతమైన మార్గం.చేతి గీతలను చూ సుకొని భవిష్యత్తునునిర్ణ యించుకోవడం కాదు..కష్టపడి చదివి..మీ తలరాతను మీరే మార్చుకోవాలి.. జీవితంలో విజయాన్ని సాధించడానికి అవసరమైన..ఆ అసలైన చదువు..ప్రస్తుత కాలములో మొబైల్ ఫోన్లు..సోషల్ మీడి యా..అనవసర వ్యసనాలు విద్యార్థుల లక్ష్యాలను దెబ్బతీస్తున్నాయి.అందుకే సమయాన్ని సద్వినియోగం చేసు కుంటూ ప్రతిరోజు క్రమశిక్షణతో చదివితే విజయం తప్పక సొంతమవుతుంది.తల్లి దండ్రులు కూడా మార్కుల కోసం ఒత్తిడి చేయకుండా..పిల్లల్లో చదువుపై ఆసక్తి..ఆత్మవిశ్వాసం పెంపొందించే వాతావరణాన్ని కల్పించాల్సిన అవసర ము ఉంది.జన్మతో వచ్చిన పరిస్థితులు..నీ భవిష్యత్తును నిర్ణయించవు..నీవు సంపాదించిన చదువే నీతల రాతను రాస్తుంది..చదువుతోనే..నీ స్థాయి మారుతుంది.విద్యే జీవితాన్ని వెలిగించే దీపం..దానిని గట్టిగా పట్టుకున్న వారే వి జయ శిఖరాలను చేరుకుంటారు మిత్రమా.



## కులమతాలకు అతీతంగా పీర్ల పండుగ. భక్తిశ్రద్ధలతో మొహర్రం పీర్ల పండుగ.

ఏన్కూరు, జూన్ 26, ప్రభాతవార్త:

అమరుల త్యాగాల ఫలితంగా..మొహర్రం పండుగను ముస్లిం సోదరులు..కుల మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున జరుపుకున్నారు.ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పీర్ల పండుగను ఈసారి కూడా ఘనంగా జరుపుకున్నారు. పీర్ల పండుగ కర్బలా యుద్ధంలో అమరులైన ఇమామ్ హుస్సేన్.. వారి అనుచరుల త్యాగాలను స్మరిస్తూ జరుపుకునే ప విత్రమైన సంతాప పర్వదినం.మండల కేంద్రంతో పాటు..తూతక్కలింగన్నపేట..గార్ల ఒడ్డు..బురదరాఘవపురం..తి మ్మారావుపేట..రేపల్లెవాడ..తదిత ర గ్రామాలలో గ్రామ వీధుల గుండా పీర్ల శోభా యాత్ర డప్పు వాయిద్యాలతో..ఆ టపాటలతో ఘనంగా పీర్ల పండుగ ను జరుపుకున్నారు.వారం రోజుల పాటు రాత్రి వేళల్లో డప్పు దరువులు..జాన పద గేయాలు పాడుతూ అలువా ఆ టను ఆడారు.అలువా ఆటను చూడడానికి ఊరి జనం అంతా తరలివచ్చి గం టల తరబడి ఆసక్తిగా



తిలకించారు.ఈ పీర్లను చూసేందుకు ప్రజలు తరలివచ్చారు.మసీదులలో ప్రత్యేకంగా అలం కరించిన పీర్లకు ఆయా గ్రామాలలో భక్తులు.. పూలు..దట్టీలు సమర్పించారు.ఆయా గ్రామాలలో రాత్రివేళ మహిళల ఆటపాటలతో బొడ్డెమ్మలతో సంప్ర దాయ నృత్యాలు చేశారు.పీర్ల కొట్టము లలో స్వాములను పూల షేరాలు..కొత్త బట్టలతో అలంకరించారు ప్రత్యే కంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాలలో భక్తులు..పూల షేరాలు. .దట్టీలు..పూలదండలు..చక్కెరతో చదివింపు లు చేసి మొక్కులు తీర్చు కున్నారు.గ్రామాలలో హిందువులు..ముస్లింలు క లిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడలతో ఆడి పాడి అసేయ్ దులా హారతి కార్యక్రమం భక్తులను ఆకట్టుకుం ది.రాత్రి చావిడి వద్ద ఉరుసు మహోత్సవ ము నిర్వహి ంచారు.యువకులు అల్లావు తొక్కుతూ సంబరాలు జరుపు కున్నారు. మొహర్రం పండుగలో భాగంగా..డప్పు చప్పుళ్ల మధ్య పీర్లను ఊరేగింపుగా ..ఇంటింటికి తిరగగా..ఊదు దట్టీలు..మలిద ముద్దలు..బెల్లం. .కానుకలు సమర్పించుకొ ని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.పీర్ల సవారితో గ్రామ వీధుల్లోకి రాగానే భక్తులు దారి పొడవున నీరు పోసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లింసో దరులు..పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ పై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు.

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

ఖమ్మం నగరంలోని బుర్హాన్ పురం ప్రాంతంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసిన ఘటనలో ఖమ్మం టూ టౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇండియన్ ఆర్మీలో పనిచేసే పదవి విరమణ పొందిన పెగళ్లపాటి సత్యనారాయణ రావు 2022వ సంవత్సరంలో అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న రియల్టర్ అవిరేని జానకి రామయ్యకు స్థలం డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేసుకున్నారని, అందుకు నగదు గాని, భవన నిర్మాణ అనంతరం తనకు రావాల్సిన వాటా గాని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు సత్యనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈనెల 23వ తేదీన తన స్థలం వద్దకు వెళ్లగా ఇక్కడికి ఎందుకు వచ్చావు అంటూ అతడిని అపార్ట్మెంట్ లోపలికి తీసుకువెళ్లి అవిలేని జానకి రామయ్య, అతని కుమారుడు వరప్రసాద్ మరికొందరు కలిసి సత్యనారాయణ ను కర్రలు, రాడ్లు, రాళ్లతో దాడి చేశారని, దీంతో అతనికి గాయాలు అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ ఘటనపై ఖమ్మం పోలీసులు క్రైమ్ నెంబర్ 361/26 బి ఎన్ ఎస్ లోని పలు సెక్షన్ల కింద అవిరేని జానకి రామయ్య, వరప్రసాద్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే గతంలోనూ జానకి రామయ్య పై ఇదే వ్యవహారంలో టూ టౌన్ పోలీసు కేసు నమోదు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో జిల్లా పోలీసు అధికారుల సైతం పూర్తిస్థాయిలో విచారణ సాగించి నిజా నిజాలు వెలుగు తీసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.... ఐదుగురికి గాయాలు..

.పెనుబల్లి, జూన్ 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెనుబల్లి ఎడ్ల బంజరు గ్రామాల మధ్యన విఎం బంజర్ నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న ఓ లారీ ఓ స్కూటీని ఢీకొని పక్కకు తప్పించే సమయంలో మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో శుక్రవారం ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా ఐదుగురికి గాయాలయి



పెనుబల్లి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. వీఎం బంజర నుండి రాయల సాయి, దేవబోయిన ఎల్లయ్య, కోట జంపయ్య అనే ముగ్గురు ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వైపు వెళుతున్నారు. అదే రహదారిలో కొత్తగూడెం వైపు వెళ్తున్న లారీ స్కూటీని ఢీ కొట్టి గమనించిన వెంటనే లారీని పక్కకు తిప్పడంతో ఎర్రగుంట్ల నుంచి వీ ఎమ్ బంజర్ వైపోస్తున్న నేరెళ్ల అభిలాష్, మల్లికార్జునరావు, యాట రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వస్తున్నట్టు వారిని సైతం లారీ ఢీ కొట్టి రోడ్డు పక్కన లారీ పడిపోయింది. సంఘటన స్థలంలోనే ఆంధ్రప్రదేశ్లోని తిరువూరు మండలం అంజనాపురం గ్రామానికి చెందిన యాట రాజేంద్రప్రసాద్ (37) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య,అయిదు సంవత్సరాల కొడుకు, నాలుగేళ్ల కూతురు ఉన్నారు. వి ఎం బంజర్ ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తులను పెనుబల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ మార్చురీకి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి.

ఎర్రుపాలెం, జూన్ 26.. ప్రభాతవార్త.

మధిర జి ఆర్ పి ఓ పి పోలీస్ పరిధిలోని ఎర్రుపాలెం గంగినేని రైల్వే స్టేషన్లో మధ్యలో గత మూడు నాలుగు రోజుల క్రితం రాత్రిపూట వలస కూలీ గుర్తు తెలియని రైలు నుండి జారిపడి మృతి చెందినాడు మృతదేహం రైలు పట్టాల నుండి పక్కనే ఉన్న కింద కంపలో పడి ఉన్నది మృతదేహం ఎండవేడికి మొత్తం కరిగి కుళ్ళిపోయి పురుగులు పట్టి ఉన్నది కీర్తి సమాచారాన్ని భీమేన్ ద్వారా మధిర రైల్వే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం రాగా మృతదేహాన్ని ఘటన స్థలం నుండి ఖమ్మం మార్చుడికి తరలించుట కొరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి మధిర రైల్వే పోలీస్ వారు సమాచారం మేరకు ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ తో ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని అత్యంత కష్టంగా కూలిపోయిన దశలో తీసి మృతదేహాన్ని మూట కట్టుకొని కిలోమీటర్ల దూరం రోడ్డు వరకు కర్రకట్టుకొని రైలు పట్టాల వద్ద నుండి రోడ్డు వరకు మూసుకొని రావడం జరిగినది ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించడం జరిగినది మృతదేహం వద్ద ఆధార్ కార్డ్ రెండు సెల్ ఫోన్లు రైల్వే టికెట్ లభ్యం అయినది ఆధార్ కార్డు ప్రకారం మృతుడు అనిల్ కుమార్ ఉత్తరప్రదేశ్ వాసి ఇతడి టికెట్ మీద చెన్నై వెళ్లే రైలు టికెట్ ఉన్నది ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు సిబ్బంది పాల్గొన్నారు



# మత్తుకు దూరంగా.. బంగారు భవిష్యత్తుకు దగ్గరగా ఉండండి

**- దక్షత డీఅడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్**

**- బాధితులకు ఆట వస్తువుల పంపిణీ**



భద్రాచలం, ప్రభాతవార్త: మాదక ద్రవ్యాలు, మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని భద్రాచలం డివిజన్ డీఎస్పీ అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. భద్రాచలంలోని స్థానిక దక్షత డీఅడిక్షన్ సెంటర్‌ను శుక్రవారం ఆయన తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా హైదరాబాద్‌లోని ఈగల్ టీమ్ మంజూరు చేసిన క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులను సెంటర్ నిర్వాహకులకు, అక్కడ చికిత్స పొందుతున్న బాధితులకు అందజేశారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. కాలక్షేపానికి, మానసిక ఉల్లాసానికి ఈ ఆట వస్తువులు ఎంతగానో దోహదపడతాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం క్షీ ణించడమే కాకుండా, కుటుంబ జీవితాలు ముక్కలవుతాయని, సమాజంలో గౌరవం సైతం పోతుందని, చికిత్స పూర్తి చేసుకున్న తర్వాత బాధితులు పాత అలవాట్లను పూర్తిగా విస్మరించాలని, ఆత్మవిశ్వాసంతో సమాజంలో సరికొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ.. తమ బంగారు భవిష్యత్తు కోసం విద్య, ఉపాధి, కుటుంబ బాధ్యతలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు, ఎస్ఐలు స్వప్న, సతీష్, పోలీస్ సిబ్బందితో పాటు దక్షత డీఅడిక్షన్ సెంటర్ నిర్వాహకులు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటమే బీఆర్ఎస్ లక్ష్యం: రావులపల్లి రాంప్రసాద్



**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణంలోని తెలంగాణ హరిత హోటల్‌లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, పార్టీ నాయకుడు మానే రామకృష్ణ పాల్గొని పలు రాజకీయ, ప్రజా సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (శీ.ఖి) కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి బూత్‌కు ఒక్కో పార్టీ కార్యకర్తను నియమించామని తెలిపారు. గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ఓటరు జాబితా పరిశీలనతో పాటు స్థానిక ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. పంచాయతీ ఎన్నికల అనంతరం ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామపంచాయతీలకు కార్మికుల వేతనాలు, వాహనాల ఇంధన ఖర్చులకు అవసరమైన నిధులు విడుదల కాలేదని ఆరోపించారు. భద్రాచలం ప్రాంతంలో ఇసుక ర్యాంపుల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని, రైజింగ్ కాంట్రాక్టర్ల దోపిడీని ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన హామీలు అమలు కాలేదని పేర్కొన్నారు. భద్రాద్రి జిల్లాకు చెందిన మంత్రులు స్థానిక సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన ఆయన, ప్రజా సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ లక్ష్ యమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు హయాంలో ప్రకటించిన సంక్షేమ పథకాలను మళ్లీ అమలు చేయడానికి పార్టీ కృషి చేస్తుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలోరావులపల్లి పృద్వి, ప్రభోద్ కుమార్, ఆకోజు సునీల్ కుమార్, పూర్ణచంద్ర రావు, ప్రదీప్, శివ, బాబీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ లో ఓటర్లు తమ పూర్తి వివరాలను నమోదు చేయాలి

**- ఐటిడిఏ పిఓ రాహుల్**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా పారదర్శకత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభమైనందున బి ఎల్ వో లు, సూపర్వైజర్లు అందించిన ఎన్యుమరేషన్ ఫారంలలో ఓటర్లు తమ పూర్తి వివరాలు నమోదు చేసి బి ఎల్ ఓ సూపర్వైజర్లకు అందించాలని 110( ఎస్ టి) పినపాక నియోజకవర్గం ఈ ఆర్ ఓ ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఓటర్లకు సూచించారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలోని బూర్గంపహాడ్ 233, వీరవెంది191, మోతే 189 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు సంబంధిత ఓటర్లకు అందించి ఓటర్లకు పలు సూచనలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియ అంటే కేవలం ఓటర్ల జాబితా సవరణ మాత్రమే అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడానికి, జాబితాలోని తప్పులను సరిదిద్దడం దీని ముఖ్య ఉద్దేశం అని, ఓటర్లు బిఎల్వోలు మరియు సూపర్వైజర్లు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకొని కుటుంబంలోని అర్హులైన ప్రతి ఒక్కరి పూర్తిస్థాయి వివరాలు ఎన్యుమరేషన్ ఫారంలో నమోదు చేయించి తిరిగి బిఎల్ఓలకి అందించినప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని అన్నారు. సంబంధిత ఓటర్లు సర్ ఓటర్ జాబిత ప్రక్రియలో ఓటు నమోదు చేయించుకోవడానికి ఎటువంటి అనుమానాలు, భయాందోళనలు పెట్టుకోవద్దని, ఈ సర్వే ద్వారా మరణించిన వారి పేర్లు వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలు ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న డూప్లికేట్ ఓట్లను తొలగిస్తారని, ఇంటింటి సర్వేలో భాగంగా బూత్ స్థాయి అధికారులు నేరుగా ప్రతి ఓటరు ఇంటికి వచ్చి వివరాలను వెరిఫై చేస్తారని, ఇది కేవలం ఓట్ల సవరణ ప్రక్రియ మాత్రమేనని, అర్హులైన వారి ఓట్లను ఎలాంటి నోటీసులు లేకుండా తొలగించబోరని, అందుకు బి ఎల్ వో లకు సంబంధిత ఇంటి యజమానులు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారంలో మీ ఇంటిలోని సభ్యుల అర్హులైన వారి అందరి వివరాలను అందించి సహకరించాలని అన్నారు. అనంతరం బిఎల్ఓ లకి, సూపర్వైజర్లకి సూచనలు ఇస్తూ ప్రతి ఇంటింటికి తిరిగి తప్పనిసరిగా ఇంటి సభ్యుల పూర్తి వివరాలు ఎన్యుమరేషన్ ఫారంలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, బిఎల్వోలు పద్మ, దీపిక, శ్రీలక్షి ్మ, మేరీ, చందు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం సి ఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలోనున్న గిరిజన బాలుర వసతి గృహంలో మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు శుక్రవారం ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ వెంకటప్పయ్య విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మాదక ద్రవ్యాలు మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలను ఆయన వివరించారు తమ గ్రామాల లో మాదక ద్రవ్యాలు అమ్మినా వినియోగించినా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు విద్యార్థులు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పూనెం నరసింహారావు పలువురు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రామయ్య సేవలో ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యులు చిన్నమైల్ అంజి రెడ్డి శుక్రవారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన సారపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలు, పట్టభద్రుల సంక్షేమం, విద్య, ఉపాధి మరియు అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, నిడదవోలు నాగబాబు, బోడ సత్యనారాయణ, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, పాండు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# పద్ధతి మార్చుకోండి...

**న- లేదంటే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు**

**- రౌడీషీటర్లకు డిఎస్పి అరుణ్ కుమార్ కౌన్సిలింగ్**

భద్రాచలంక్రైమ్, ప్రభాతవార్త:




భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు డి.ఎస్.పి అరుణ్ కుమార్ శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో డి.ఎస్.పి రౌడీషీటర్ల ప్రవర్తన, వారి ప్రస్తుత జీవన విధానంపై ఆరా తీశారు. ఎవరెవరు ఏ ఏ కేసులలో ఉన్నారో క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత రౌడీషీటర్ల యొక్క జీవనశైలిని వారినే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాత నేరాలను విడనాడి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని హితవు పలికారు. నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తనను మార్చుకోవాలని సూచించారు. తమ ప్రవర్తన మార్చుకుని పట్టణంలో ఎలాంటి అలజడి సృష్టించకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉన్న వారిని రౌడీషీటర్ల జాబితా నుండి తొలగించేందుకు కృషి చేస్తామని, లేనియెడల చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎస్ఐలు సతీష్, రమేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో షర్బాత్ పంపిణీ..

కొత్తగూడెం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త:

మొహర్రం షాహదత్ ను పురస్కరించుకుని అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ( ఏ.యస్.జే.) ఆధ్వర్యంలో కొత్తగూడెం జామియ మసీద్ వద్ద షర్బాత్ పంపిణీ చేశారు. అహలే సున్నత్వల్ జామాత్ జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ కరీం ఖాద్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో షేక్ కరీం ఖాద్రీ, సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, యఖుబ్ ఖాద్రీ, మహమ్మద్ షఫీ, మహబూబ్ ఖాద్రీ, పాల్గొని ప్రసంగిస్తు కర్బాలా మైదానంలో ప్రవక్త మనమడు హజ్రత్ ఇమాం హుస్సైన్ పవిత్ర ధర్మ పరిరక్షణ కోసం, సమానత్వం, న్యాయం కోసం జరిగిన యుద్ధం లో వీరోచితం గా పోరాడుతు మొహర్రం పదవ రోజున వీర మరణం పొందిన రోజు అని గుర్తు చేస్కున్నారు. 72 మంది సైన్యం తో కలిసి వీరోచిత పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన వారి త్యాగాలను మార్గదర్శకం గా తీసుకుని నేటి



సమాజంలో అన్యాయం కు వ్యతిరేకంగా పోరాటం చేయడం కోసం నిలబడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నత్వల్ జామాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు షేక్ కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు యఖుబ్ ఖాద్రీ, కోశాధికారి సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, జనరల్ సెక్రటరీ మహమ్మద్ హుస్సైన్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ షఫీ, సెక్రటరీ జనరల్ మహబూబ్ ఖాద్రీ, కమిటీ సభ్యులు ఉస్మాన్, ఖాజా ఖాన్, ఆసిఫ్, సంషు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకం...

**- డి.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకం అని అర్హులైన ప్రతి ఒక్క ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ 77 పోలింగ్ బూత్ పరిధిలోని గడియకట్టలో ఓటర్లకు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు ఆయన సతీమణి కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అర్హులైన ఓటరు ఏ ఒక్కరు కూడా తమ ఓటు హక్కును కోల్పో కూడదనీ, అర్హులైన వారి ఓట్లు ఎట్టి పరిస్థితులలోనూ రద్దు కాకుండా అధికారులు, బూత్ లెవెల్ అధికారి, బూత్ లెవెల్ ఏజెంట్లు



చర్యలు తీసుకోవాలని అన్నారు. బి.ఎల్.ఓ.లు, బి.ఎల్.ఏ.లు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి ఓటు హక్కు కల్పించాలని కొత్వాల అన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, బూత్ లెవెల్ ఆఫీసర్ చందర్కర్, బి.ఎల్.ఎ మసనం శరత్ బాబు, బూసి శ్రీను, యాటా నాని, గడదాసు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన రైతులు...

**- చెరువు ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో**

**- నిలిచిపోయిన రాకపోకలు...**

పాల్వంచ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త:



తమ పంటలు ఆదెరువుగా ఉన్న చెరువును ఓ వ్యక్తి కబ్జా చేయడంతో ఆయకట్టు రైతులకు సాగునీరూ అందడం లేదని, కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏర్రగుంటలో రైతులు, గ్రామస్తులు రోడ్డెక్కారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 48వ డివిజన్లో



ఎర్రగుంట గ్రామంలోని చెరువును ఆక్రమణ దారుని నుంచి విముక్తి కల్పించాలని, సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ రైతులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. కొత్తగూడెం పాల్వంచ బైపాస్ రోడ్డుపై ఎర్రగుంట వద్ద గ్రామస్తులు, రైతులు బయటయించి నిరసన తెలపడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. చెరువును ఒక వ్యక్తి ఆక్రమించి శిఖం భూమి సాగు చేస్తూ చెరువులోని నీరంతా వెళ్ళగొట్టి పంట పొలాలకు నీళ్ల లేకుండా అలాగే పశువులు తాగేందుకు నీళ్ల లేకుండా చేయడాన్ని నిరసిస్తూ రైతులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఆక్రమణదారుడు అక్రమంగా పట్టా ఉందని చెప్పి చెరువు మొత్తం నాదేనంటూ రైతులు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తక్షణమే చెరువును జిల్లా కలెక్టర్ స్పందించి కాపాడాలని కోరుతూ రైతులు డిమాండ్ చేస్తూ రోడ్డుపైన బయటయించి ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకుడు దొడ్డ రవికుమార్, రైతులు మండల వెంకన్న, సత్యనారాయణ, మేక ప్రసాద్, నరసింహమూర్తి తోడేటి సత్యం, రెడ్డి మల్ల వెంకటయ్య, ఆరేపల్లి సత్యనారాయణ, ఆంజనేయులు, శంకర్, బూరా వెంకటేశ్వరావు, మేక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పక్కాగా ఉంటేనే ప్రజాస్వామ్య బలోపేతం

**- కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణపై దృష్టి పెట్టాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

**చుంచుపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా పక్కాగా ఉంటేనే ప్రజాస్వామ్య బలోపేతం సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని సిపిఐ మండల కార్యాలయం ఖీరజబ్ అలీ భవన్ఖిలో శుక్రవారం చుంచుపల్లి మండల స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్ఏ)ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన బిఎల్ఏలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ, క్రమబద్ధీకరణపై, బిఎల్ఏల విధులపై అవగాహనా పెంచుకోవాలని, పోలింగ్ కేంద్రాల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను గుర్తించి కొత్త ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు.



మరణించిన వారి పేర్లు, ఒకే పేరుతో రెండు చోట్ల ఉన్న ఓట్లను తొలగించేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలన జరపాలని కోరారు. ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పోలింగ్ కేంద్రాల వారీగా వివరాలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలన్నారు. సర్ ప్రక్రియలో పార్టీ బిఎల్ఏ అప్రమత్తంగా ఉండాలని, బిఎల్వో లకు సహకరిస్తూ సమగ్ర ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు సహకరించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బిఎల్ఏల పాత్ర అత్యంత కీలకమైనదని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తమ విధులను పూర్తి బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వీరాస్వామి, నాయకులు మహేష్, భూక్యా జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.




## త్యాగానికి, సేవకు నిదర్శనం మొహరం పండుగ

**- విభిన్న సంస్కృతుల కలయికే పీర్ల పండుగ ఉత్సవాలు**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ గణేష్**

కొత్తగూడెం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త:



మొహరం పండుగ త్యాగానికి, సేవకు నిదర్శనమని, ఈ వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మొహరం పండుగను పురస్కరించుకుని కొత్తగూడెం పట్టణ పరిధిలోని బూడిదగడ్డ ఏరియా, 49వ డివిజన్లలోని చారిత్రాత్మక అలీ అబ్బాస్ ఆషూర్ ఖానాను శుక్రవారం ఆయన సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఉత్సవాలను ఎంతో ఉత్సాహంగా తిలకించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ, ముస్లింలు కలిసిమెలిసి జరుపుకునే పీర్ల పండుగ మన సంస్కృతికి అద్దం పడుతుందని కొనియాడారు. సమాజంలో శాంతిసౌభ్రాతృత్వాలు విలసిల్లాలని, ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. చారిత్రక ప్రాధాన్యత ఉన్న ఇలాంటి ఆషూర్ ఖానాలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు నిరంతరం శ్రమించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, కార్పొరేటర్ విజయ్, బండి నర్సింహా, సిపిఐ పట్టణ నాయకులు ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చింత స్వరాజ్ రావు వర్ధంతి

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 26:



రైతు సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దివంగత చింత స్వరాజరావు రెండవ వర్ధంతి వేడుకలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వరాజ్ రావు చిత్రపటానికి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉద్యమాలకు ఆకర్షితులై సిపిఐ పార్టీలో తుది శ్వాస వరకు క్రియాశీలకంగా పని చేశారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన కృషి చేశారని, ఆయన లేకపోవడం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రైతుల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మధు, నాగుల్ మీరా, వీరయ్య చెరుకుమల్ల రామకృష్ణ, దేవినేని రాము, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలపై చర్యల్లో.. విద్యాశాఖ ఆలసత్వమేల...

- అనుమతి లేదంటూనే లోపాయి కారి వ్యవహారం
- విద్యార్థుల జీవితాలతో చెలగాటమా
- విద్యాశాఖ అధికారుల తీరు ఆంతర్యమేమి?...
- ఆందోళనకు సిద్ధమైన విద్యార్థి సంఘాలు..
- కలెక్టర్ సార్ మీరైనా స్పందించండి...




చింతకాని ప్రభాతవార్త జూన్ 26:

విద్య వ్యవస్థకు కలంకంగా మాయని మచ్చగా మారి .. అక్రమ మార్గంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ పాఠశాల యాజమన్యానికి వెన్నుదన్నుగా ఉంటూ.. విద్యా వ్యవస్థను అప్రతిష్ట పాలు చేస్తున్నగానీ ఏమాత్రం చర్యలు తీసుకోకపోగా... పొంతన లేని కుంటూ సాగులతో కాలయాపన చేస్తున్న విద్యాశాఖ అధికారుల వ్యవహార తీరుపై వార్త వాస్తవిక కథనం ....వివరాల్లోకి వెళ్ళితే బోనకల్లు మండల కేంద్రంలో రావినూతల రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 140, 141 నెంబర్లలో 1043 చదరపు గజాల స్థలంలో మూడంతస్తుల భవనం నిర్మించి పాఠశాల నిర్వహిస్తున్నారు .. ఈ పాఠశాల కు ఎటువంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా షైనీ హైస్కూల్ నిర్వహణ జరుగుతున్నది.... జిల్లా విద్యాశాఖ ద్వారా పొందిన అనుమతి 202526 తోనే ముగిసింది... ప్రస్తుతం ఈ విద్య సంవత్సరంలో 2026 27 అకాడమీకి సంబంధించిన విద్య ఈ షైన్ హై స్కూల్ ప్రవేట్ యాజమాన్యానికి పాఠశాల నిర్వహణకు సంబంధించి అనుమతులు లేనప్పటికీ విద్యాశాఖ అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో అక్రమంగా పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నరూ... అధికారులు కను సన్ననలోనే ఈ తతంగం మొత్తం జరుగుతున్న కళ్ళుండి కళ్ళు లేని కబోదుల అధికారులు చూస్తున్నారు తప్ప ఏమాత్రం చలనం లేకుండ పోయిందని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు వాస్తవానికి విద్యా సంవత్సర ప్రారంభంలో ఈ హైస్కూల్ లో విద్యార్థులను చేర్పించొద్దని దీనికి ప్రభుత్వ అనుమతులు లేవని స్పష్టంగా విద్యాశాఖ అధికారులు బహిరంగ ప్రకటన చేయాలి కానీ అలా కాకుండా అట్టి విద్యాశాఖ అధికారులే మోనంగా ఉన్నారంటే దీని వెనుక దాగి ఉన్న మతాలబు ఏంటో అర్థం కాని పరిస్థితి నెలకొంది ...నేనే మోనార్కిని నన్ను ఎవరు ఏమి చేయలేరు అనే రీతిలో సంబంధిత పాఠశాల యాజమాన్యం స్కూల్ నిర్వహణ కొనసాగిస్తుందంటే విద్యాశాఖ అధికారులు ఏ తరహాలో హుతం ఇస్తున్నారో దీన్ని బట్టి చూస్తే తేటతెల్లం అవుతుంది... మండల విద్యాశాఖధికారి కార్యాలయానీకి కుత వేట దూరంలో ఉన్న ఈ షైనీ హైస్కూల్ వ్యవహారం మొత్తం అక్రమం అని బట్టబయలైయినా గాని ఏమాత్రం పట్టించుకునే పాపాన పోలేదని పలువురు ఆరోపిస్తున్నారు శిక్షి ంచాల్సిన విద్యాశాఖ అధికారులే నేనున్నా మీకేం కాదు అనే తరహాలో వ్యవహరిస్తుంటే కలెక్టర్ సార్ ఇదేమి దారుణం ...అనుమతులు లేని పాఠశాల పై చర్యలు లేవా అనే వేడుకోవాల్సిన పరిస్థితి దాపురించింది... ఇట్టి అక్రమ పాఠశాల నిర్వహణపై ఆ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు జూన్ నెలలో అడ్మిషన్ల ప్రారంభమై అ రోజు నుంచి నేటి వరకు పాఠశాల నిర్వహిస్తు అనుమతులు లేకుండానే నడిపిస్తున్న గాని... చీమకుట్టినంత కూడా లేక పోవటంతో పలు రకాల అనుమానాలకు తావిస్తుంది... ఈ హై స్కూల్ లో చేరినటువంటి విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారు అసలు స్పష్టంగా కళ్ళకు కొట్టొచ్చినట్లు విద్యాశాఖ అధికారులకు అనుమతులు లేవని తెలిసి కూడా ఎందుకు చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు ఏది ఏమైనప్పటికీ అక్రమ పాఠశాల నిర్వహణపై దృష్టి సారించిప్రవేట్ యాజమాన్యం కి కొమ్ముకాస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని అనుమతులు లేని పాఠశాల నిర్వహణ మూసివేయాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి....



## డ్రగ్స్ అలవాటుతో ఉజ్వల భవిష్యత్తుకు విఘ్నాత

- యువత విద్యతో పాటు సమాజసేవపై దృష్టి సారించాలి
- మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో జడ్జి

మధిర, జూన్ 26 ప్రభాతవార్త :

మాదకద్రవ్యాల వినియోగం తో యువత ఉజ్వల్ భవిష్యత్తుకు విఘాతం కలుగుతుందని మధిర జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక (నిర్మూలన) దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు మరియు సమాజ సేవ వైపు దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల జీవితాలు నాశనమవడంతో పాటు చట్టపరంగా కూడా తీవ్రమైన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు




ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వద్దు ఉజ్వల భవిష్యత్తు ముద్దు అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది వాసంశెట్టి కోటేశ్వరరావు, విశ్రాంత జిల్లా వైద్యాధికారి డా. అన్నిమల్ల కొండలరావు, మాదవరపు నాగేశ్వరరావు ఎక్సైస్ ఎస్ఐ జనార్ధనరెడ్డి , డి అడిక్షన్ సెంటర్ బాధ్యులు గోపాల్ రెడ్డి కోర్టు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుంభాభిషేకం కార్యక్రమం అధికారులతో అవగాహన సమావేశం

ఎర్రుపాలెం, జూన్ 26: ప్రభాతవార్త :

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్ణయం మేరకు స్వామివారి విగ్రహ ప్రతిష్ట జరిగి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులతో శుక్రవారం గ్రామపంచాయతీ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి అధ్యక్షతన ఏసి వీరస్వామి, ఈవో కొత్తూరు జగన్మోహన్రావు ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ పద్మావతి అమ్మవారు అలివేలు మంగ శివాలయంలో నూతన ధ్వజస్తంభన ప్రతిష్ట కార్యక్రమం మహాకుంభాభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నందువలన వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విధు శేఖర భారతి స్వామి రానున్నారని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి భద్రతలు, విద్యుత్ శాఖ వారు నిరంతరం విద్యుత్ అందించే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే



ఎంపీడీవో కార్యాలయం నుండి, బనగండ్లపాడు వైద్య సిబ్బంది కూడా తమ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. 29 తారీకు నుండి మూడవ తారీకు వరకు ఐదు రోజులు పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారుఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, ధర్మకర్త ఉప్పల విజయ దేవశర్మ, ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




## రైతు మేళాను రైతులు వినియోగించుకోవాలి

- 150 స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన ప్రదర్శనలు
- జూన్ 30న నిర్వహించే రైతు ఆశీర్వాద సభ కు పకడ్బందీగా ఏర్పాట్లు..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కు కట్టుదిట్టమైన భద్రత..
- మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద స్టాల్స్, స్టేజి, భోజనం వసతులు, పార్కింగ్ ఏర్పాట్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.....

చింతకాని ప్రభాతవార్త జూన్ 26:



చింతకాని మండలం లో మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రైతు మేళా, ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు...కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జూన్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించే రైతు మేళాలో 150కు పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి విభిన్న రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు..ఈ అవకాశాన్ని జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు రైతులకు ప్రత్యక్ష అనుభవం కలిగేలా ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనలు, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులపై ప్రత్యేక డెమోలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి రైతుల సందేహాలకు ప్రత్యక్షంగా సమాధానాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు రైతు మేళాకు వచ్చే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, భోజన వసతులు, సమాచార కేంద్రాలు, తగిన సంఖ్యలో కౌంటర్లు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులకు సౌకర్యాలను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జూన్ 30న నిర్వహించే ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఏర్పాట్లను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారుఈ పరిశీలనలోకలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయం కావాలి

**- మండలంలో ముమ్మరంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:**
లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని 31 గ్రామాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మండలంలోని లక్ష్మీదేవిపల్లి, సాటివారిగూడెం, ప్రశాంతినగర్, శ్రీనగర్, మైలారం, గడ్డిగుట్ట లోతువాగు తదితర గ్రామాల్లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రోగ్రాం బృందాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదబాబు, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు పూణెం శ్రీనివాస్ స్వయంగా కలుసుకొని క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా అక్కడ విధుల్లో ఉన్న అధికారులతో, సిబ్బందితో మాట్లాడి ఓటరు నమోదు, సవరణల ప్రక్రియ తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి వారి ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. బీఎల్ఓ, బీఎల్ఏలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో కష్టపడి, అర్హులైన కొత్త ఓటర్ల నమోదును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు తాటి అనిత, అజ్మీరా లైలా, బానోత్ రాణి, బీఎల్ఓ లు తేజవత్ విజయ, చిన్నదేవి, రాధ,



అశ్విని, బీఎల్ఏ లు తాటి తిరుమలేష్, ఉబ్బని రాజు, సురేష్, సరిత, తేజవత్ ఆదిలక్ష్మి శ్రీ, కీసర నగేష్, సూపర్వైజర్ పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# రాష్ట్రస్థాయి సదస్సు సంఘ బలోపేతానికి దోహదపడుతుంది

**- పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ**

**కొత్తగూడెం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త:**





తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపియూఎస్) రాష్ట సంస్థాగత అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ ఐక్యతను మరింత పటిష్ఠం చేస్తూ పద్మశాలి ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, సేవా కార్యక్రమాల విస్తరణ దిశగా సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన సంఘ ప్రతినిధులతో కలిసి జిల్లా కార్యవర్గ సభ్యులు సదస్సులో పాల్గొని, సంఘ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, సేవా కార్యక్రమాల విస్తరణ, భవిష్యత్ కార్యాచరణ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై జరిగిన చర్చల్లో తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్ర సదస్సు విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర కమిటీకి జిల్లా కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, సంస్థాగత కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షురాలు కొండి పద్మజ, సంయుక్త కార్యదర్శి వన్నాల విద్యాసాగర్, నిర్వాహక కార్యదర్శి బాతాల వెంకటేశ్వర్లు, క్రియాశీలక సభ్యురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "ఫ్రెండ్స్ కేఫ్" ప్రారంభోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని బస్టాప్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ కేఫ్ గ్రాండ్ ఓపెనింగ్ నేడు అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి కేఫ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పూణెం శ్రీనివాస్ మాట్లాడుతూ... యువత ఇటువంటి నూతన వ్యాపార రంగాల్లోకి అడుగుపెట్టడం అభినందనీయమని కొనియాడాడి కేఫ్ నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేసి ఈ ఖ్రెండ్స్ కేఫ్ఖి తన అద్భుతమైన రుచులు, సేవల ద్వారా అతి త్వరలోనే కొత్తగూడెం ప్రాంతంలోనే నెంబర్ వన్ పొజిషన్‌కు చేరుకోవాలని ఆకాంక్షించారు. కస్టమర్లకు, వినియోగదారులకు ఎల్లప్పుడూ అత్యంత నాణ్యమైన, రుచికరమైన తినుబండారాలు అందిస్తూ వారి మనసులను గెలుచుకోవాలని సూచించారు. వ్యాపారంలో లాభాలతో పాటు కస్టమర్ల నమ్మకాన్ని, అభిమానాన్ని సంపాదించుకోవడమే పరమావధిగా ముందుకు సాగాలని నిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్సర్ ఖాన్, ఫక్రుద్దిన్, షబ్బీర్, సలీం మురళి, దళిత హక్కుల నాయకులు అంతడపుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టం పకడ్బందీగా అమలుకై ఆదివాసుల ఐక్యత సదస్సు

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:**
1/70 చట్టం సవరణ కోసం 1672 మంది గిరిజనేతరులు సుప్రీంకోర్టుకు వెళ్లిన సందర్భంగా, చట్టంపై అవగాహన కల్పిస్తూ, 1672 మంది ఏజెన్సీలోకి ఎలా వలస వచ్చారని, వచ్చిన వారు ఏ విధంగా భూములు సంపాదించారని, వారి చేతుల్లో ఉన్న అక్రమ భూమిపై ఐటీడీఏ పీఓ విచారణ జరపాలని ఆదివాసీ నాయకులూ కోరారు. గిరిజనేతరులకు దీటుగా 5000 మందితో సుప్రీం కోర్టులో కేసు ఫైల్ చేయుటకు ఆదివాసులు సమాయత్తం కావాలని, ఏఈడబ్ల్యూసిప పాల్వంచ డివిజన్ అధ్యక్షులు కల్తీ నరసింహారావు అధ్యక్షతన కొమరం భీం ప్రాంగణంలో జరిగిన సమావేశంలో, ఏఈడబ్ల్యూసిప ఆధార్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు తెల్లం వెంకటేశ్వరావు, మెట్ల పాపయ్య కోరారు. మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... నేడు షెడ్యూల్డ్ ప్రాంతంలోకి వలస వచ్చి, అనేక అక్రమ మార్గాల ద్వారా స్థిర, చరాస్తులు సంపాదించడమే కాకుండా, అదివాసి ఆడబిడ్డల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని, వారిని రెండో వివాహం చేసుకుని వారి పేర్లపై కూడా భూములు కొనుగోలు చేసి నేడు భూభారతి పేరా రాష్ట్ర రెవెన్యూ మంత్రి సహాయంతో అక్రమ మార్గాన భూపట్టాలు పొందాలని చూస్తున్నారని, ఈ విషయం రెవెన్యూ మంత్రి గ్రహించి ఆదివాసుల చట్టాలను కాపాడుటకు నడుం బిగించాలని, అక్రమ మార్గాన ఏజెన్సీలోకి వలస వచ్చిన గిరిజనేతరులను షెడ్యూల్డ్ ప్రాంతం



నుండి బయటకు వెళ్లగొట్టే విధంగా "క్విట్ ఏజెన్సీ" ఉద్యమ అవశ్యకత ఏర్పడ్డదని, అందుకు ఆదివాసులు రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యతకు వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆధార్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కోర్స జేజే రాంబాబు, పొడియం బాలరాజు, పొదెం కృష్ణప్రసాద్, గొప్ప వీరయ్య, ఏఈడబ్ల్యూసిప జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వీసాల క్రిష్ణయ్యా, వర్కింగ్ ప్రెసిడెంట్ వర్స లక్ష్మణ్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బుగ్గ రామనాథం, పాల్వంచ డివిజన్ కార్యదర్శి కుంజ రాంబాబు,కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు తోలేం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన భువన్ సుందర్ రెడ్డి

**పాల్వంచ, జూన్ 26 ప్రభాతవార్త:**
మండలంలోని జరుగుతున్న సర్ కార్యక్రమం పై మండలంలోని ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగిరెడ్డి భువన్ సుందర్ రెడ్డి అవగాహన కల్పించారు. శుక్రవారం అయన పాల్వంచ మండలంలోని నారాయణరావు పేట, సంగం లలో విస్తృతంగా పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, బిల్లుల సరిగా, సకాలంలో వస్తున్నాయా లేవా అని ఆరా తీసారు. ఇందిరమ్మ ఇండ్ల ఓనర్లతో మాట్లాడారు.ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనతో పాటు ప్రస్తుతం ఓటర్ల సవరణ సర్ కార్యక్రమం గురించి మండల ఓటర్లకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భువన్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రయ అని అర్హులైన ప్రతి ఒక్కరికి పేదలు కలలైన ఇఉదిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత కాంగ్రేస్ పార్టీ ప్రజాపాలనలో సాధ్యమని, రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖా మంత్రి మీ ఇండ్ల నిర్మాణంనకు ఎక్కువ నిధులు కేటాయించారని గుర్తు చేసారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద వాని ఇంటి నిర్మాణం సాకారం అవుతుందని, అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమనన్నారు. బీ. ఆర్. యస్ పాలనలో పేదింటి కళ కలలుగానే మిగిలిపోయిందన్నారు.ఫించన్లు జూన్ 30 న ఇస్తారని, రైతుబంధు కూడా రైతుల ఖాతాల్లో జవుతాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మెంటం రాము, శ్రీ పెద్దమ్మతల్లి డైరెక్టర్ చెవుగాని పాపారావు, గిరిజన జిల్లా నాయకులు ధర్మసోత్ ఉపేందర్ నాయక్, నాయకులు గంగుల వెంకటేష్ రెడ్డి, తంబళ్ళ వెంకటేశ్వర్లు, గుర్రం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో పూనెం బాబు మృతి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు నివాళి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 26:**
మండల పరిధిలోని బేతాళపాడు గ్రామ పంచాయతీ రాచబండ్ల కోయగూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకుడు పూనెం బాబు రోడ్డు ప్రమాదంలో కన్నుమూశాడు. కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలో పూనెం బాబు భౌతికకాయాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించి, పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలిపారు. పార్టీ మండల కార్యదర్శి యాసా



నరేష్, రెడ్డిబోయిన గోవిందు, రెడ్డిబోయిన శ్రీనివాసరావు, పుప్పాల వెంకయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. మృతుని కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# యువత మారకద్రవ్యలకు దూరంగా ఉండాలి

**- శ్రీ రక్ష హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు**

**ఖమ్మం వైద్య విభాగం,జూన్ 26(ప్రభాతవార):**





యువత మారకద్రవ్యలకు దూగంగా ఉండాలని శ్రీ రక్ష హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరక్ష హాస్పిటల్ అధినేత, శ్రీరక్ష చారిటబుల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జి.వి.) హాజరై మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తి, కుటుంబం మరియు సమాజంపై ఏర్పడే తీవ్ర దుష్పరిణామాలను సవివరంగా వివరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చిన ఆయన, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజిక నష్టాలను ప్రజలకు తెలియజేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ షేక్ ఏడుకొండలు, శ్రీరక్ష ఆరోగ్య యాత్ర సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం క్లబ్ ఆఫీసర్లు, సభ్యులు, ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఇటీవల ఎన్నికైన లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం నూతన అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, వైస్ ప్రెసిడెంట్లు, డైరెక్టర్లు, గాట్ మెంబర్స్‌ను డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లును శాలువాతో ఘనంగా సన్మానించి, సమాజ సేవలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజలందరూ కలిసి పనిచేయాలని, యువతలో అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని కార్యక్రమంలో వక్తలు ఆకాంక్షి ంచారు.




## రెండు చుక్కలు - పోలియోకు శాశ్వతంగా చెక్

**- చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్**

**ఖమ్మం వైద్య విభాగం, జూన్ 26(ప్రభాతవార్త):** చిన్న పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేపించడం ద్వారా శాశ్వతంగా పోలియో వ్యాధికి చెక్ పెట్టవచ్చు అని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ తెలిపారు.ప్రతి చిన్నారి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పోలియో నిర్మూలన అత్యంత ముఖ్యమైనది. భారతదేశవ్యాప్తంగా 2026 జూన్ 28న నిర్వహించబడే పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. పోలియో ఒక తీవ్రమైన వైరస్ వ్యాధి. ఇది శాశ్వత వైకల్యానికి కారణమవుతుంది. అయితే, కేవలం రెండు చుక్కల పోలియో టీకాతో ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు తెలిపారు. 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి మీ సమీప పోలియో బూత్ లో పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.



## బిజెపి ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా రేఖా సత్యనారాయణ యాదవ్

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూన్ 26:** ఖమ్మం జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా రేఖ సత్యనారాయణ యాదవ్ నియమిస్తూ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధంమల్ల ఆనంద్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రేఖ సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఓబీసీలను సంఘటన పరిచి బిజెపికి చేరువ చేస్తానని అన్నారు. తనకి పదవి రావడానికి కృషి చేసిన ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు కి, అలాగే రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు కి, ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ కి,



పొంగులేటి సుధాకర్ రెడ్డికి , జక్కుల రాజుకి, భాను ప్రకాష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి ఇచ్చినందుకు నిరంతరం పార్టీ అభివృద్ధికి, ఓ బీ సీ ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రములు వితరణ

**- మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూన్ 26:**

కన్నం కనకయ్య 28వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం ఖమ్మం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు 46వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు నూతన వస్త్రములు, రైన్ కోట్ వితరణ చేశారు. పారిశుద్ధ కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం పాల్గొన్నారు. కన్నం ప్రసన్న కృష్ణ తండ్రి విశ్రాంత పశుసంవర్ధక శాఖ ఉద్యోగి అయినందున కన్నం కనకయ్య వర్ధంతి రోజున వారిని స్మరిస్తూ ప్రతి ఏటా పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఆ రోజున వారిని స్మరిస్తూ నవాయితీగా పరిశుద్ధ కార్మికులకు వారి సేవలను గుర్తించి నూతన వస్త్రములు బహుకరించి వారితో పాటు సహ ఫంక్షన్ భోజనం చేయడం జరిగిందని తెలియజేశారు. ఉదయం లేచిన దగ్గర్నుంచి ఎంతో నిబద్ధత తో ఎటువంటి పరిస్థితులైన ఎదిరించి వీధులను



పరిశుభ్రపరచటమే ధ్యేయంగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు మరువలేనిదని మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి తెలిపారు ఈ కార్యక్రమంలో పాచిక సిబ్బంది డివిజన్ కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యను పరిష్కరించండి

**- మురుగునీరు ఇంటి ముందు నిలిచి అనారోగ్యాలు వస్తున్నాయి**

**- కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు**

**- విలేకరుల సమావేశంలో బాధితురాలు పేర్ని త్రివేణి ఆవేదన**

**ఖమ్మం జూన్ 26, ప్రభాతవార్త:**




ఖమ్మం కార్పొరేషన్ మున్సిపల్ అధికారుల నిరక్ష ్య ధోరణి తో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, ఇంటి ముందు మురుగునీరు నిలిచి తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రకాష్ నగర్ కు చెందిన బాధితురాలు పేర్ని త్రివేణి ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేర్ని త్రివేణి మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్ 5వ లైన్ 47125/1 ఇంటి వద్ద ఎగువ నుంచి వచ్చే మురుగునీరు నిలిచి తీవ్ర అసౌకర్యంగా మారిందని, ఈ సమస్యను పరిష్కరించమని ఇప్పటికే అనేకమార్లు మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి తెలియజేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటికి ఎదురుగా ఉన్న కొంతమంది వ్యక్తులు రాంపులు ఎత్తుగా ఏర్పాటు చేసుకొని కార్లు, ఇతర వాహనాలు నిలుపుకుంటున్నారని, ఇష్టానుసారంగా చెత్త చెందారని కాలువలోకి నెట్టి మురుగునీరు నిలిచి ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. కాల్వ నిర్మాణాలు కొంతవరకు చేపట్టి నిలిపివేశారని, కాలువ డైవర్షన్ చేయకుండా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని, కాల్వ నిర్మాణాలు సక్రమంగా చేయకపోవడం వల్ల మురుగు నీరు నిలిచి దోమలు వృద్ధి చెంది తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేకమార్లు మున్సిపల్ అధికారులు వారి సిబ్బంది దృష్టికి తీసుకు వెళ్ళామని, ఆర్టిఐ కింద దరఖాస్తు చేశామని, సైడ్ కాల్వలను అధ్వానంగా చేసిన వారిపై పోలీసులకు సైతం ఫిర్యాదు చేశామని అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వెల్లుబుచ్చారు. ఇప్పటికే తన తండ్రి చనిపోయాడని,తనకు తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి ఎగువ నుంచి వచ్చే మురుగునీరు సక్రమంగా దిగువకు వెళ్లే విధంగా సైడ్ కాల్వ నిర్మాణాలు చేపట్టాలని, మురుగు నీటి నిల్వ, చెత్తాచెదారం సమస్య లేకుండా చూడాలని , రోడ్డును ఆక్రమించి ఎత్తుగా ర్యాంపులు ఏర్పాటు చేసుకున్న వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొన్న కాంగ్రెస్ బి ఎల్ ఎ చిప్పా రాజు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ రెండో రోజు శుక్రవారం కొనసాగుతోంది. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని బూత్ నెంబర్ 234పరిధిలో కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ చిప్పా రాజు ఎస్ ఐ ఆర్ సర్వేలో చురుగ్గా పాల్గొన్నారు. బీఎల్ఓ మహిళతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించారు. కొత్త ఓటర్ల నమోదు, పేరు మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపుపై అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ బీఎల్ఓకు సహకరించి ఓటు హక్కును కాపాడుకోవాలని చిప్పా రాజు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



# టియుడబ్ల్యూజే (ఐజేయు) పినపాక నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష, కార్యదర్శులుగా పిండిగ వెంకట్, బర్ల జోషి**

**మణుగూరు, ప్రభాతవార్త జూన్ 26:**






తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టియుడబ్ల్యూజే ఐజేయు) పినపాక నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శుక్రవారం మణుగూరులోని అంబేద్కర్ సెంటర్ లో గల డివిఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు బివి రమణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జానుమాల రమేష్ ల సమక్షంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగాలకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల వివరాలను జిల్లా కార్యవర్గ సభ్యులు పూజారి చందు అధికారికంగా వెల్లడించారు. పినపాక నియోజకవర్గం ప్రింట్ మీడియా నూతన కమిటీ అధ్యక్షులుగా పిండిగ వెంకట్ (వార్త), కార్యదర్శిగా బర్ల జోషి (ప్రజాపక్షం), ఉపాధ్యక్షులుగా మహేష్ రెడ్డి (సాక్షి ), యడారి శివరామకృష్ణ (తెలంగాణ వాణి), తిప్పని శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి,) గౌరవ సలహాదారులుగా వంగూరి నాగేశ్వరరావు (ప్రజాపక్షం), కోశాధికారిగా సనప భరత్ (ఆంధ్రప్రభ), సహాయ కార్యదర్శిగా కనుకు రమేష్ (భారతశక్తి),, కమిటీ సభ్యులుగా శ్రీరామ్ బృహస్పతి(నవతెలంగాణ), కొల్లు నాగేశ్వరరావు (మెట్రో ఈవినింగ్), పి. నర్సింహారెడ్డి (మన భద్రాద్రి), అంజం యాకన్న (విశాలాంధ్ర), నక్క సురేష్ (ఎన్ 24), వుల్లోజు బాబూరావు (దిశ), జిల్లపల్లి ఓం ప్రకాష్. అలాగే పినపాక నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ అధ్యక్షులుగా పంపన రమేష్ (10 టివి), కార్యదర్శిగా జిన్నే ఉపేందర్ (రాజ్ న్యూస్), కోశాధికారిగా రవి కిరణ్ (ఐ న్యూస్), సహాయ కార్యదర్శిగా మర్రి సాంబిరెడ్డి (ప్రైమ్ 9 న్యూస్), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గుర్రం రవి (హెచ్ఎమ్ టివి), దాసరి వెంకట్ (బిగ్ టివి). ఈ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఎన్నికైన ప్రతినిధులు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం**

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి.రమణారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగు వెంకటరత్నం, జానుమాల రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26:**




జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మణుగూరులోని డీవీ గ్రాండ్ హోటల్లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే (ఐజేయు ) పినపాక నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి విలేఖరికి పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు అందించేందుకు సమాచార, ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందేలా హెల్త్ కార్డుల సౌకర్యాన్ని విస్తరిస్తామన్నారు. విలేఖరులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం టీయూడబ్ల్యూజే (ఐజేయు ) యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి. రమణారెడ్డి, జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జానుమాల రమేష్ లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు ) నిరంతరం పోరాడుతుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు వచ్చేలా చూస్తామన్నారు. ముఖ్యంగా యూనియన్ తరఫున ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని వెల్లడించారు. యూనియన్ బలోపేతంతోనే సమస్యల పరిష్కారం, హక్కుల సాధన సాధ్యమని, అందరూ ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా, నియోజకవర్గ కమిటీ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మంచినీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్

**పినపాక, ప్రభాతవార్త, జూన్ 26:**



మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామపంచాయతీలో బోర్వెల్ పనులకు గ్రామ సర్పంచ్ సుతారి సింధుజ శుక్రవారం శంకుస్థాపన చేసి స్థానిక ప్రజతాగునీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం సర్పంచ్ సింధుజ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తాగునీటి సమస్య పరిష్కరించేందుకు బోర్వెల్ నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం హాజరై, గ్రామలలో ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి రవీంద్రతో, ప్రమోద్, సమ్మయ్య, ప్రవీణ్, రాజు, కృష్ణ, సాంబశివరావు, రవిబాబు, హరీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువతతో మైపతి మాట-ముచ్చట జయప్రదం చేయండి

**- తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన**

**పినపాక, ప్రభాతవార్త, జూన్ 26:** ఆదివాసీ యువతతో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ ముఖాముఖి ఏర్పాటుచేసి ఆదివాసీ యువతతో "మాట-ముచ్చట" కార్యక్రమం నిర్వహించనున్నారని, ఆదివాసీ యువత సమస్యలు, హక్కులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నాట్లు తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూఈ కార్యక్రమంను జూన్ 28 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జానంపేట గ్రామంలోని నాగులమ్మ ఆలయ ప్రాంగణంలో జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివాసీ యువతతో మాట్లాడనున్నాట్లు, ఆదివాసీ హక్కుల పరిరక్షణ, చట్టాల అమలు, యువత పాత్ర తదితర అంశాలపై ఆయన తన అభిప్రాయాలను పంచుకోనున్నాట్లు తెలిపారు. ఆదివాసీ గూడాల్లోని యువత అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను తెలియజేసి, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు.




## టియుడబ్ల్యూజె (ఐజేయూ)నియోజకవర్గ కమిటీలో అశ్వాపురం నుండి ముగ్గురికి చోటు

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 26:**




టియుడబ్ల్యూజె(ఐజెయు)పినపాక నియోజక వర్గ కమిటీ లో అశ్వాపురం మండలం నుండి ముగ్గురు జర్నలిస్ట లకు ప్రాతినిధ్యం లభించింది. శుక్రవారం మణుగూరు లో జాతీయ కౌన్సిల్ సభ్యులు బివి రమణారెడ్డి, జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జానుమాల రమేష్ ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రింట్ మీడియా పినపాక నియోజకవర్గ నూతన కమిటీ లో అశ్వాపురం మండలం నుండి రెడ్డి మహేష్ కుమార్(సాక్షి) నియోజక వర్గ కమిటీ ఉపాధ్యక్షులుగా, కొల్లి నాగేశ్వరరావు(మెట్రో ఈవినింగ్), జిల్లేపల్లి ఓం ప్రకాష్ (నినాదం) కార్యవర్గ సభ్యులు గా నియమితులయ్యారు. అశ్వాపురం మండలం నుండి ముగ్గురు జర్నలిస్టు లు నూతన కమిటీ లో ఎన్నిక కావటంతో సహచర జర్నలిస్టు లు, మండల ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే పాయం కు కృతజ్ఞతలు తెలిపిన రజక సంఘం నాయకులు

**- మడేలేశ్వర స్వామి ప్రతిష్ఠా మహోత్సవానికి ఆహ్వానం**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 26:** అశ్వాపురం రజక సంఘం



ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరగనున్న మడేలేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్టందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ విన్నపం మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య నేతృత్వంలో హ్యాండ్ బోర్ మంజూరు చేయాలని కోరగా తక్షణమే భక్తుల సౌకర్యార్థం మేరకు హ్యాండ్ బోర్ ను తన నిధుల నుండి మంజూరు చేపించి వేపించినందుకు రజకసంఘం నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నునేడు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్టామహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు గోకినపల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కృష్ణ, మల్లయ్య, అన్నారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

**- మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26:**

పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి, తల్లిదండ్రులను జలగల్లా పీడిస్తున్నాయని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. భారీ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర సామగ్రిని పాఠశాలల్లోనే కొనాలని ఒత్తిడి చేస్తూ అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు.

## పదిఏళ్లు సింగరేణిని దోచుకున్న దొంగలు...

**- కార్మికులను మోసం చేయటానికి మళ్లీ వస్తున్నారు...**

**- గేట్ మీటింగ్లో ఐఎన్టీయూసీ నాయకులు**

**నరసింహారెడ్డి, త్యాగరాజన్....**



**సత్తుపల్లి జూన్ 26 ప్రభాతవార్త :**
సత్తుపల్లి సింగరేణి ఏరియాలోనిసెక్రెటరీ జనరల్ మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు జెవిఆర్ఓసిలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. జె వి ఆర్ ఓ సి లో పిట్ సెక్రటరీ సీతారామరాజు ఆధ్వర్యంలో, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఐ ఎన్ టి ఏ సి గేట్ మీటింగ్లో ముఖ్య అతిథులుగా హాజరైన సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, త్యాగరాజన్ గుర్తింపు సంఘం బిఆర్ఎస్ టీబీజీకేఎస్ పై తీవ్రంగా విమర్శించారు.ముఖ్యంగా గుర్తింపు సంఘం వైఫల్యాలను కార్మికులకు అర్థమయ్యేలా వివరించారు. మాజీ మంత్రి హరీష్ రావు కోల్ బెల్ట్ ప్రాంతంలో బొగ్గు నిల్వల పేరుతో కొత్త నాటకం మొదలుపెట్టారని, 10 ఏళ్ళు అధికారంలో ఉండి, గత ఎన్నికల్లో కోల్ బెల్ట్ ప్రాంతంలో ఓడిపోయినా బుద్ధి రాలేదని విమర్శించారు.అలాగే 10 ఏళ్లు గుర్తింపు సంఘంగా ఉండి వేలాది కార్మికుల మద్దతు పొందలేని వారు ఏ ముఖం పెట్టుకుని కార్మికుల దగ్గరకువస్తున్నారని ప్రశ్నించారు. జనక్ ప్రసాద్ ముఖ్యమంత్రితో, స్థానిక మంత్రులతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో పెండింగ్లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల నియామక పత్రాలు, మెడికల్ బోర్డు పునరుద్ధరణ, కార్మికుల భద్రత, కొత్త బొగ్గు గనుల ప్రారంభం వంటి అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్,సెంట్రల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు,జాయింట్ జనరల్ సెక్రెటరీ క్రాంతి కుమార్, బ్రాంచ్ సెక్రటరీలు నాగ ప్రకాష్, మురళీకృష్ణ, పొట్టి కిరణ్, అశోక్ కుమార్, సుదర్శన్, షట్రక్ బాబు,దాసరి శ్రీను,పిట్ సెక్రటరీలు నాగేష్, శ్రీధర్,షణ్ముఖ చారి, డి ఎల్ ఆర్ కార్మిక నాయకులు సుభాని,శ్రీనివాస్,బాజీ, కార్యదర్శులు, బ్రాంచ్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## రాజీవ్ కాలనీలో పనులు పరిశీలించిన ఎమ్మెల్యే..

**సత్తుపల్లి జూన్ 26 ప్రభాతవార్త:** సత్తుపల్లి మున్సిపాలిటీ 7 వ వార్డ్



రాజీవ్ కాలనీ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమ లైన డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం పరిశీలించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా వీధులలోని డ్రైనేజీలన్నీ చెత్తాచెదారాలు ఏమీ లేకుండా ఇళ్లలో వాడుకున్న నీరు, వర్షపు నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లే విధంగా శుభ్రం చేసుకోవాలని వార్డు ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రిహాన కమల్ పాషా , మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, కౌన్సిలర్ హసీనా షరీఫ్, సత్తుపల్లి ఏఎంసీచైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు..

## రెండో వార్డ్ లో చెత్త శుభ్రం చేయించిన కౌన్సిలర్...

**సత్తుపల్లి జూన్ 26 ప్రభాతవార్త:**
సత్తుపల్లి మున్సిపాలిటీలోని ఖాళీ స్థలాల్లో విపరీతంగా చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన రావడంతో పాటు దోమలు చేరి ప్రజలకి ఇబ్బంది కలిగిస్తున్నాయి.పట్టణంలోని రెండో వార్డులో నెలల తరబడి ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. దోమల వ్యాప్తి, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రెండో వార్డ్ కౌన్సిలర్ వీరపనేని రాధికా బాబి సొంత ఖర్చులతోనే జేసీబీలు, కార్మికులను ఏర్పాటు చేసి వార్డులో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. రానున్న వర్షాకాలం దృష్టియ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలు ఆరోగ్యం అంతగా ఉండే విధంగా ఉండాలని కౌన్సిలర్ రాధిక బాబి ప్రజలనుకోరుతున్నారు.



పరిసరాలు అశుభ్రత గా ఉంటే దోమలు చేరి దోమ కాటుకు వివిధ రకాల డెంగ్యూ , మలేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రజలు వారి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని రాధిక బాబి కోరుతున్నారు.

## సర్ ఓటర్ ఫామ్‌ను ఓటర్లకు అందజేసిన బిఎల్ఓలు

**కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త:**
కల్లూరు అంబేద్కర్ నగర 99 వ బూతు లో ఆర్ ఐ. ప్రసన్న కుమార్, బి ఎల్ ఓ యంగల నాగరాజు, బి ఎల్ ఏ బైర్ల కాంతారావు, కాంగ్రెస్ నాయకులు ఉబ్బన కరుణాకర్, మెరుగు సునీత తదితరులు పాల్గొని సర్ ఓటర్ ఫామ్ ను ఓటర్లకు అందజేశారు.



## అడవి బిడ్డల విద్యకు అండగా బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్

**- ఆదివాసి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**

**- పౌష్టికాహార భోజన వసతి ఏర్పాటు**

**ములకలపల్లి, జూన్ 26 (ప్రభాతవార్త):**



దట్టమైన అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ చేయూతనందించింది. ములకలపల్లి మండలం పాత గుండాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పాలవాగు అటవీ ప్రాంతంలోని బ్రిడ్జ్ స్కూల్లో శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడం, వారికి అవసరమైన ప్రాథమిక విద్యా సామగ్రిని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ పలకలు, స్లేట్ పెన్సిళ్లు, తెలుగు-ఇంగ్లీష్ విద్యా చార్టులను పంపిణీ చేశారు.అదే సమయంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక పూట పౌష్టికాహార భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, "దూర అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి ఆదివాసి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి. విద్య ద్వారానే వారి భవిష్యత్తు మరింత వెలుగొందుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్ రూప్లా నాయక్, బ్రిడ్జ్ స్కూల్ ఉపాధ్యాయురాలు పుష్ప, గ్రామస్తులు హరి, ఇడమ తదితరులు పాల్గొన్నారు.



## పామాయిల్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల...





**సత్తుపల్లి జూన్ 26 ప్రభాతవార్త :**
ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామంలో దాదాపు 40 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం రూ 102 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే నూతన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. ఈ ఫ్యాక్టరీ మలేషియా అధునాతన టెక్నాలజీతో నిర్మిస్తున్న ఫ్యాక్టరీ ప్రస్తుతం గంటకు 15 టన్నుల సామర్థ్యంతో గానుగ ఆడి విధంగా నిర్మాణాలు చేస్తుండగా, క్రమేపి దీన్ని గంటకు 60 టన్నుల గానుగ ఆడే సామర్థ్యంతో రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ఆయిల్ ఫెడ్ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీ లో మెకానికల్ మెయిన్ మిషనరీ బిగించి విద్యుత్ కనెక్షన్ పనులు కొనసాగుతుండగా, సివిల్ పనులు ఫ్రూట్ ప్లాట్ ఫామ్, వే బ్రిడ్జి, ఆఫీస్ బిల్డింగు, సెక్యూరిటీ బిల్డింగు, పూర్తికాగా, రెండు షెడ్లు ప్రోగ్రెస్ లో కొనసాగుతుండగా, 80 శాతం ఇప్పటివరకు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తి అయినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి వివరించారు. ఆగస్టు 15 వరకు అన్ని పనులు పూర్తి చేసి ఫ్యాక్టరీనిసిద్ధం చేయాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆయిల్ ఫెడ్ అధికారి శ్రీకాంత్ రెడ్డి కి సూచించారు. ఫ్యాక్టరీ ప్రారంభమయ్యే వరకు అప్పారావుపేట ఫ్యాక్టరీకి పామాయిల్ గెలలు రైతులు తీసుకెళ్లాలని సూచించారు. త్వరలో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ సమీపంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా కలెక్షన్ సెంటర్ కూడా ప్రారంభిస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తాసిల్దార్ మాణిక్యరావు , ఎంపీడీవో కావ్య, ఎస్సై కవిత,ఆయిల్ ఫెడ్ అధికారులు రాధాకృష్ణ, నాగబాబు, సొసైటీ అధ్యక్షులు గొర్ల సంజీవరెడ్డి, డిసిసి కార్యదర్శి సోమిరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి బి వెంకటేశ్వరావు, పైడి వెంకటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు రాసూర్ గంగరాజు, రామ్ రెడ్డి, కె.వి, నాగ ప్రసాద్, తదితర అధికారులు రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

# రైతుఆశీర్వాద సభ విజయవంతం చేయాలి..

**పాలేరు ముఖ్యకార్యకర్తల సమావేశంలో**

**పొంగులేటి క్యాంపు కార్యాలయం**

**ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి**

**మండలపార్టీ అధ్యక్షులతో ప్రమాణస్వీకారం చేయించిన**

**జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణగౌడ్**

*కూసుమంచి, జూన్ 26 (ప్రభాతవార్త) :*

చింతకాని మండలం జగన్నాథపురం వద్ద ఈ నెల 30న జరగనున్న రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో పాలేరు నియోజకవర్గంనుంచి భారీగా జనసమీకరణ చేపట్టాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన తిరుమలాయపాలెం, ఖమ్మంరూరల్, నేలకొండపల్లి, కూసుమంచి మండలాల ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుంబూరి మాట్లాడుతూ..రాష్ట్రప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా నిర్వహిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిరైతుకు అర్థంఅయ్యేలా వివరించి, రైతులను ఎక్కవసంఖ్యలో సభకు తరలించాలని కోరారు. ప్రతి కార్యకర్త సీఎం సభను విజయవంతం చేసేందుకు సైనికునిలా పనిచేసి అత్యధికమందిని తరలించేవిధంగా సమాయత్తం కావాలని కోరారు.

**మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం**

ఈ సమావేశం అనంతరం ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా పార్టీ నియమించిన నాలుగు మండలాల అధ్యక్షులతో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేస్తూ ప్రజల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బానోతు కిషోర్ ప్రమాణ స్వీకారం

*ప్రభాత వార్త ఖమ్మం రూరల్ :*

ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పెద్దతండాకు చెందిన బానోతు కిషోర్ శుక్రవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. కూసుమంచిలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ కిషోర్‌తో ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవే పరమావధిగా భావించి పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని బానోతు కిషోర్‌కు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. పార్టీపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన బాధ్యతలు స్వీకరించిన బానోతు కిషోర్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బానోతు కిషోర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం పార్టీ శ్రేణుల హర్షధ్వానాల మధ్య ఉత్సాహభరితంగా జరిగింది.



# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం..

**అవగాహన కోసం బైక్ ర్యాలీ ప్రారంభించిన ఏసీపీ తిరుపతిరెడ్డి**

*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :*

మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యమని రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి నాయకత్వంలో రూరల్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక యువతతో కలిసి రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి ఎదులాపురం క్రాస్ రోడ్డు వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారు డ్రగ్స్ వంటి దురలవాట్లకు బానిస కాకుండా విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని అన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధిపైనా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్ కారణంగా విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం, మానసిక స్థితి దెబ్బతినే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ముష్కరాజు, పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ వర్క్ లపై టెండర్ విధానాన్ని పాటించాలి

**సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్**

*నేలకొండపల్లి జూన్ 26 ప్రభాతవార్త;*

రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ వర్క్ లపై టెండర్ విధానాన్ని పాటించాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు ఆ పార్టీ నాయకుడు సంద్ర ప్రసాద్ అధ్యక్షతన సిపిఎం పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, మహిళలకు రూ.25వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసరా పింఛన్లు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు ఇవ్వాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టుల విధానంలో టెండర్ పద్ధతిని పాటించాలని, నామినేషన్ల విధానం వల్ల ప్రభుత్వం తమకు నచ్చిన వారికి రోడ్లు భవనాలు ఇతర మౌలిక వసరుల కల్పనలో ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే టెండర్ల విధానాన్ని పాటించి ప్రజాధనాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఊరడి సుదర్శన్ రెడ్డి, మల్లెల సన్మతరావు, గుడవర్తి నాగేశ్వరరావు, షేక్. బషీరుద్దీన్, కొమ్ము శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శులు కేవీ రామిరెడ్డి, తోటకూరి రాజశేఖర్ పాల్గొన్నారు.






# చెరువుల నుంచి అక్రమంగా మట్టి తరలిస్తే సహించేది లేదు

**రైతులు తప్పకుండా అనుమతులు తీసుకోవాలి**

**జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చెక్ డ్యామ్**

**నిర్మాణాలతో సాగులోకి రానున్న మరింత ఆయకట్టు**

**జిల్లా నీటిపారుదల సిఈ మంగళపూడి వెంకటేశ్వర్లు వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:*

చెరువులలో మట్టిని అక్రమంగా తరలిస్తే సహించేది లేదని జిల్లా నీటిపారుదల శాఖ సీఈ మంగళపూడి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం కట్టుకాచారం గ్రామం వద్ద జరుగుతున్న చెక్ డ్యామ్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. అధికారులకు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా నీటిపారుదల శాఖ సీఈ మంగళపూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చెరువులలో వాణిజ్యం కోసం ఎవరైనా మట్టి కావాల్సి వస్తే ప్రభుత్వం కు రుసుం చెల్లించి అనుమతులు



తీసుకుని మట్టి తీసుకెళ్లవచ్చునన్నారు. రైతులు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు తీసుకుని పొలాలకు తీసుకెళ్లవచ్చునన్నారు. కానీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆయన చెప్పారు. ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారి పై చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. చెరువులు, రిజర్వాయర్ లలో నీటి మట్టం పెంపొందించేందుకు మట్టి పూడిక తీత అవసరం అన్నారు. అందుకే నిబంధనల మేరకు మట్టి తరలించేందుకు అనుమతులు తీసుకుని రైతులు తరలించుకోవచ్చునన్నారు. జిల్లాలో రూ.15 కోట్ల తో కట్టుకాచారాం, సదాశివాపురం, పైనంపల్లి, ఊటవాగుతండా లలో చెక్ డ్యామ్ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ చెక్ డ్యామ్ ల వలన ప్రతీ చెక్ డ్యామ్ పరిధిలో కనీసం 2 వేల ఎకరాల వరకు సాగు విస్తీరణం పెరుగుతుందన్నారు. సాంకేతిక కారణాల తో నిలిచిన జక్కేపల్లి, జాన్వాడ తండ చెక్ డ్యామ్ లపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. వీటి వలన భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. వచ్చే మే నాటికి చెక్ డ్యామ్ ల నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. చెక్ డ్యామ్ నిర్మాణాల పనుల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో నీటిపారుదలశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను ఆగస్టు నాటికి భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే, చెక్ డ్యామ్ నిర్మాణాల పనుల పరిశీలనలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుబూరు దయాకర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరెడ్డి, డీఈఈ పొట్టయ్య పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

*నేలకొండపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:*

తన కుటుంబం పై తప్పుడు ఆరోపణ లు చేస్తే సహించేది లేదని మంగాపురం తండాకు చెందిన ధీరావత్ పుష్పావతి హెచ్చరించారు. శుక్రవారం మంగాపురంతండాలో స్థానిక విలేకరులతో ధీరావత్ పుష్పావతి మాట్లాడుతూ మంగాపురం తండ గ్రామంలో తన కుటుంబం భూ ఆక్రమణ చేసినట్లు కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె చెప్పారు. దీంట్లో ఎటువంటి వాస్తవం లేదని ఆమె చెప్పారు. కొంత మంది రాజకీయం కోసం తమ పై బురద చల్లుతున్నారని ఆమె ఆరోపించారు. సామాజిక సేవ తప్ప, ఆక్రమణలు, అన్యాయం తమకు తెలియదన్నారు. గ్రామంలో కొంత మంది రహదారిని అక్రమించారని తాము జిల్లా అధికారులకు ఫిర్యాదు



చేసినందుకు తమ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె చెప్పారు. ఆక్రమణ పై బహిరంగంగా విచారణ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆరోపణలు చేసే వారికి చిత్తశుద్ధి ఉంటే ఆక్రమణల పై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని ఆమె చెప్పారు. తమ కుటుంబం పై తప్పుడు ప్రచారం చేసిన వారి పై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన.. ప్రతి ఒక్కరి బాధ్యత





## జిల్లా కలెక్టర్

## ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజమే లక్ష్యం : పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

మాదకద్రవ్యాలను సమాజానికి దూరం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని వివిసి టాటా సర్వీస్ సెంటర్ నుంచి లాకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ నిర్మాణంలో యువత పాత్ర చాల కీలకమని, యువతకు ఉపాధి కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే అప్రమత్తం కావాలని అన్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూమాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యువత దృష్టి అంతా జీవిత లక్ష ్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజమే లక్ష ్యంగా పోలీసుశాఖ కృషి చేస్తుం దన్నారు. ఇందులో భాగంగానే విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తునమన్నారు. ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1908 కు సమాచారం అందించాలన్నారు. మీ వివరాలు గోప్యం గా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, యువత, అధికారులతో కలిసి మాదక ద్రవ్యాల నిర్ములనకై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాధకద్రవ్యల నిర్ములన కై "ఐయమ్ యాంటీ డ్రగ్ సోల్జర్స్" సెల్ఫ్ పాయింట్ వద్ద ఫోటో, సైన్ బోర్డు వద్ద సంతకం చేశారు. కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు పాల్గొన్నారు.



# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల డంప్ స్వాధీనం

## రూ.24 లక్షల నగదు భారీగా ఆయుధాలు లభ్యం

చర్ల, జూన్ 26, ( ప్రభాతవార్త )

ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ జిల్లాలోని టెక్లా అటవి ప్రాంతంలో మావోయిస్టులు భద్రపరిచిన డంప్ ను భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నాయి. అటవి ప్రాంతంలో మావోలు అమర్చిన ఐఈడీలను ఆయుదాలను స్వాధీనం చేసుకునేందుకు గత కొంత కాలంగా అటవిప్రాంతంలో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో నారాయణపూర్ జిల్లా టెక్లా అటవీప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టుల డంప్ లభ్యమైంది. అందులో 24 లక్షల రూపాయల నగదు మందుగుండి సామాగ్రి ఇన్సాస్ రైఫిల్స్ ఎస్ఎల్ ఆర్ తుపాకీలు 303 రైఫిళ్లు ఇతర పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు నారాయణపూర్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

# చిట్టి చేతులకే సిండికేట్




## ఆరు నెలల సిండికేట్ పోరాటానికి తెర

## రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన సిండికేట్ కనకరాజు

## ఇన్నాళ్లు అందుబాటులో బ్రాండ్లు, ఎమ్మార్పీ ధరలు

## సిండికేట్ చిట్టి కొట్టుడుతో మందుబాబుల జేబులకు చిల్లులేనా..?

## మద్యం సిండికేట్‌తో పేట్రేగిపోనున్న బెల్ట్ మద్యం షాపులు

ఇల్లందు, జూన్ 26, ప్రభాతవార్త

ఇల్లందు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో గత ఆరు నెలలుగా సాగుతున్న మద్యం వ్యాపార సిండికేట్ పోరాటానికి తాజాగా తెరపడినట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు మద్యం వ్యాపారాన్ని తన ఆధీనంలో ఉంచుకున్న కనకరాజు వర్గం రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్ల నేపథ్యంలో వెనక్కి తగ్గగా, ప్రస్తుతం సిండికేట్ పగ్గాలు "చిట్టి" వర్గం చేతికి వెళ్లినట్లు మద్యం వ్యాపార వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ పరిణామం మద్యం మార్కెట్‌లో కొత్త సమీకరణాలకు దారితీయడంతో పాటు వినియోగదారులపై ఎలాంటి ప్రభావం చూపనుందనే చర్చ కూడా మొదలైంది. గత కొన్ని నెలలుగా ఇల్లందు ప్రాంతంలోని మద్యం దుకాణాల నిర్వహణ, బ్రాండ్ల సరఫరా, ధరల నియంత్రణ వంటి అంశాలపై రెండు వర్గాల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ పోటీ నేపథ్యంలో వ్యాపారవర్గాలు, రాజకీయ నాయకులు, మధ్యవర్తులు పలుమార్లు జోక్యం చేసుకున్నప్పటికీ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని సమాచారం. అయితే ఇటీవల జరిగిన కీలక చర్చల అనంతరం సిండికేట్ వ్యవహారం ఒక కొలిక్కి వచ్చి చిట్టి వర్గం ఆధిపత్యం సాధించినట్లు ప్రచారం జరుగుతోంది.

### చిట్టి కబంధహస్తాల్లో మద్యం దందా

ఇన్నాళ్లు వినియోగదారులకు ప్రధాన బ్రాండ్లు ఎమ్మార్పీ ధరలకే అందుబాటులో ఉండటంతో మందుబాబులు కొంత ఊరట పొందారు. కొన్ని సందర్భాల్లో పోటీ కారణంగా ధరల నియంత్రణ కూడా కొనసాగిందని వినియోగదారులు చెబుతున్నారు. అయితే ఇప్పుడు సిండికేట్ పూర్తిగా ఒకే వర్గం చేతిలోకి వెళ్లడంతో పరిస్థితులు మారే అవకాశముందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎమ్మార్పీకి మించి ధరలు వసూలు చేసే పరిస్థితులు మళ్లీ పునరావృతమవుతాయా అనే సందేహం వ్యక్తమవుతోంది.

### పెట్రేగిపోనున్న బెల్టు దందా

మరోవైపు బెల్ట్ షాపుల నిర్వహణ కూడా కొత్త సిండికేట్ ప్రభావంతో మరింత విస్తరించే అవకాశముందని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాలు, కాలనీల్లో ఇప్పటికే అనధికారికంగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల వ్యవస్థకు మరింత ఊతం లభించే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు. అధికార యంత్రాంగం పర్యవేక్షణ సడలితే బెల్ట్ షాపుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉందని సామాజికవేత్తలు హెచ్చరిస్తున్నారు. మద్యం వ్యాపారంలో సిండికేట్ మార్పు కేవలం వ్యాపారవర్గాలకే పరిమితం కాకుండా రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక రాజకీయ నాయకుల మద్దతు, వ్యాపార ప్రయోజనాలు, రాబోయే రాజకీయ సమీకరణాలు కూడా ఈ మార్పు వెనుక ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వ్యవహారంపై సంబంధిత వర్గాలు బహిరంగంగా స్పందించకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఇక వినియోగదారుల దృష్టిలో ప్రధానంగా ధరలు, బ్రాండ్ల లభ్యత, అక్రమ విక్రయాల నియంత్రణ వంటి అంశాలే కీలకం.

### కొత్త సిండికేట్ ఏర్పాటుతో మద్యం విక్రయాల్లో పారదర్శకత కొనసాగుతుందా..?

ఎమ్మార్పీ ధరలు అమల్లో ఉంటాయా..? బెల్ట్ షాపులపై నియంత్రణ ఉంటుందా..? అనే ప్రశ్నలకు సమాధానం రానున్న రోజుల్లో తేలనుంది. ప్రస్తుతం మాత్రం ఇల్లందు మద్యం మార్కెట్‌లో "చిట్టి" ఆధిపత్యం హాట్ టాపిక్‌గా మారింది.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ పై దాడి

## ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగిపై దాడి చేసిన అవిరేని జానకీరామయ్య

ఖమ్మం నగరంలోని బుర్హాన్ పురం ప్రాంతంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసిన ఘటనలో ఖమ్మం టూ టౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇండియన్ ఆర్మీలో పనిచేసే పదవి విరమణ పొందిన పెగళ్లపాటి సత్యనారాయణ రావు 2022వ సంవత్సరంలో అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న రియల్టర్ అవిరేని జానకి రామయ్యకు స్థలం డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేసుకున్నారని, అందుకు నగదు గాని, భవన నిర్మాణ అనంతరం తనకు రావాల్సిన వాటా గాని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు సత్యనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈనెల 23వ తేదీన తన స్థలం వద్దకు వెళ్లగా ఇక్కడికి ఎందుకు వచ్చావు అంటూ అతడిని అపార్ట్మెంట్ లోపలికి తీసుకువెళ్లి అవిలేని జానకి రామయ్య, అతని కుమారుడు వరప్రసాద్ మరికొందరు కలిసి సత్యనారాయణ ను కర్రలు, రాడ్డు, రాళ్లతో దాడి చేశారని, దీంతో అతనికి గాయాలు అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ ఘటనపై ఖమ్మం పోలీసులు క్రైమ్ నెంబర్ 361/26 బి ఎన్ ఎస్ లోని పలు సెక్షన్ల కింద అవిరేని జానకి రామయ్య, వరప్రసాద్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే గతంలోనూ జానకి రామయ్య పై ఇదే వ్యవహారంలో టూ టౌన్ పోలీసు కేసు నమోదు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో జిల్లా పోలీసు అధికారుల సైతం పూర్తిస్థాయిలో విచారణ సాగించి నిజా నిజాలు వెలుగు తీసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది.